

# 25న కేటీఆర్ వివిపాలెం రాక

16లో...

## -నూతన కలెక్టరేట్ ప్రారంభోత్సవం

రఘునాథపాలెం,నవంబర్ 12 ప్రభాతవార్త: రాష్ట్ర పురపాలక, ఐటీశాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు ఈ నెల 25న వి వెంకటాయపాలెం రానున్నట్లు సమాచారం. ఖమ్మంకు కూతవేటు దూరంలో నూతనంగా నిర్మాణం పూర్తికావస్తున్న సమీకృత కలెక్టరేట్ భవనాల ప్రారంభోత్సవానికి కేటీఆర్ ముహూర్తం ఖరారు చేసినట్లు తెలుస్తోంది. ఖమ్మం నుండి వైరా వెళ్లే మార్గంలో


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

ఆదివారం 13, నవంబర్ 2022 16 పేజీలు


# చెట్టంత చుట్టం

## పాలేరులో కందాళకు 75 శాతం మార్కులు



వివరాలు 8లో..

రాజకీయాలంటే వ్యూహాలు.. ఎత్తుగడలు.. వీటన్నింటినీ ఎడమ కాలితో నెట్టేసి జనం ఎదల లోతుల్లోకి చొచ్చుకుపోతున్నారు పాలేరు శాసన సభ్యులు కందాళ ఉపేందర్‌రెడ్డి. ఆపదొస్తే ఆదుకోవడం.. కష్టమొస్తే కన్నీళ్లు తుడవడమే తనకు తెలిసిన రాజకీయం అన్నట్లుగా జనం బాధల జాడ వెతుక్కుంటూ పాలేరులో ప్రతి గడపకూ దగ్గరయ్యారు. వేధనలో ఉన్నవారికి వెన్నుదన్నుగా నిలుస్తూ తన దండి గుండెను చాటుకున్న కందాళ పాలేరు ప్రజల హృదయ ఫలకాలపై చెరగని ముద్ర వేసుకున్నారు. ప్రభుత్వ పథకాలు.. నిధులకే పరిమితం కాకుండా నియోజకవర్గంలో తన వ్యక్తిగత సాయంగా రూ.15కోట్లకు పైగా ఖర్చు చేయడం ఎమ్మెల్యే దయా గుణానికి దర్పణం పడుతోంది. కుల, మత రాజకీయాలకు అతీతంగా పాలేరు నియోజకవర్గంలో యావత్ ప్రజానికానికి చెట్టంత చుట్టంలా నిలుస్తున్న కందాళకు నాలుగేళ్ల తన పదవీ కాలంలో స్థానిక ప్రజల నుండి మంచి మార్కులే వచ్చాయి.

ప్రభాతవార్త, ఖమ్మం రూరల్

వార్త ప్రోగ్రెస్ రిపోర్ట్ పాలేరు నియోజకవర్గం

- ప్రజాభిమానంలో ఉద్దండులను మించిన ఉపేందర్‌రెడ్డి
- వ్యక్తిగత ఆర్థిక సహాయాల ద్వారా ఇనుమడించిన కీర్తి
- నాలుగేళ్ల పదవీ కాలంపై స్థానికుల్లో సంతృప్తి



## భద్రాద్రి రోడ్-సత్తుపల్లి రైలుమార్గం

# జాతికి అంకితం



భద్రాచలం ప్రభాతవార్త: భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ శనివారం రామగుండంలో జరిగిన ఓకార్యక్రమంలో వీడియో లింక్ ద్వారా భద్రాచలం రోడ్ - సత్తుపల్లి మధ్య కొత్త రైలు మార్గాన్ని జాతికి అంకితం చేశారు. గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందరరాజన్,కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, కేంద్ర సాంస్కృతిక పర్యాటన, ఈశాన్య ప్రాంత అభివృద్ధి మంత్రి భగవంత్ ఖుబా, కేంద్ర రసాయనాలు, ఎరువుల, కొత్త, పునరుత్పాదక ఇంధనం, భారత ప్రభుత్వం, ఈ కార్యక్రమానికి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్ కూడా హాజరయ్యారు.

2లో...





## తెలంగాణలో కుల వృత్తులను..

# ప్రోత్సహిస్తున్నాం

మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

యాదవ కురుములను అక్కున చేర్చుకున్నాం : ఎంపీ లింగయ్య యాదవ్

సీఎం కేసీఆర్ కుల సంఘాలకు పెద్దపీట : ఎమ్మెల్యేలు మల్లయ్య, అంజు

రాష్ట్రానికి ఖమ్మం యాదవ కురుమ కుటుంబాలు ఆదర్శం : చైర్మన్ బాలరాజు

నగరంలో కార్తీక వన సమారాధన సందడిలో వక్తలు

# రాష్ట్ర స్థాయి క్రీడలకు నిలయంగా భద్రాద్రి

రాష్ట్ర గిరిజన, మహిళ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్

2లో...



# తెలంగాణలో కుల వృత్తులను ప్రోత్సహిస్తున్నాం

(మొదటి పేజీ తరువాయి..)

స్తంభాద్రి,నవంబర్ 12 ప్రభాతవార్త:

స్వాతంత్ర్యం సిద్ధించిన నాటి నుంచి నేటి వరకు గతంలో పాలించిన ఏ రాజకీయ పార్టీలు కూడా యాదవ కురుమలను పట్టించుకోలేదని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి కేసీఆర్ కుల వృత్తులను ప్రోత్సహించి అక్కున చేర్చుకున్నారని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. నగరంలోని గొల్లగూడెం రోడ్డులోని మామిడితోటలో శనివారం కార్తీక వన సమారాధన సందడి చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి రాష్ట్రం నలుమూలల నుంచి రాజకీయాలకు అతీతంగా ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. సమావేశానికి నగర తెరాస అధ్యక్షుడు పగడాల నాగరాజు స్వాగతం పలికి అధ్యక్షత వహించారు. అనంతరం రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ మాట్లాడుతూ యాదవులు ఐక్యంగా ఉండి సిఎం కేసీఆర్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై మద్దతు ఇవ్వాలని కోరారు. కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్, షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజు యాదవ్‌లు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి యాదవ, కురుమ, ఇతర





సంఘాలతో పాటు ఈ సంఘాలకు కూడా పెద్ద పీట వేశారని గుర్తు చేశారు. శాసనసభలో ఐదుగురు ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహించడం యాదవులు, కురుమలు చేసుకున్న అదృష్టమన్నారు. రాష్ట్ర గొర్రెల మేకల పెంపకందారుల ఫెడరేషన్ కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు మాట్లాడుతూ.. యాదవ, కురుమల సంఖ్యను దృష్టిలో పెట్టుకొని ఇంత పెద్ద ఎత్తున కార్తీక వన సమారాధనకు తరలివచ్చిన వారి ఐక్యతకు నిదర్శనమన్నారు. ఎన్నికలప్పుడు శుష్క వాగ్దానాలు కాకుండా గెలిచిన, ఓడిన ప్రజల మధ్య ఉంటూ ప్రజాధరణ ఉన్న నాయకులే పేరు ప్రతిష్టలు తీసుకువస్తారన్నారు. దేశ వ్యాప్తంగా యాదవ, కురుమల కులాలు వివిధ రంగాల్లో రాణిస్తూ ఉద్యోగ, విద్య,వ్యాపార రంగాల్లో ఆర్ధికంగా ఎదుగుదలకు సీఎం కేసీఆర్ ఇస్తున్న ప్రోత్సహకమే తార్కాణమన్నారు. అనంతరం సభ వేదిక మీద విచ్చేసినటువంటి ప్రజాప్రతినిధులకు శాలువాలతో సత్కరించి మెమోంటోలు బహుకరించారు. వన సమారాధనలో సహపంక్తి భోజనాలు చేసిన తదుపరి సాంస్కతిక నృత్యాలతో ఆహ్లాదకర వాతావరణంలో పాల్గొన్న కుటుంబ సభ్యులు, మహిళలు తిలకించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషయ్య యాదవ్, నల్లగొండ డిసిఎంఎస్ చైర్మన్ బొమ్మిడి శ్రీనివాసరావు,జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు చిన్నం మల్లేష్, యాదవ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మూడుముంతల గంగరాజు, కార్పొరేటర్లు పగడాల శ్రీవిద్య, మలీదు వెంకటేశ్వర్లు, కూరాకుల వలరాజు, మలీదు జగన్, పల్లెబోయిన భారతి చంద్రం, దొడ్డా నగేష్, ఇమ్మడి గోపాలరావు,వివిధ శాఖల ఉద్యోగులు,గొర్రెలమేకల కాపరుల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 25న కేటీఆర్ వివిపాలెం రాక

(మొదటి పేజీ తరువాయి..)

జాతీయ రహదారి పక్కనే తుది దశకు చేరుకున్న కలెక్టరేట్ భవనం అన్ని హంగులతో ప్రారంభోత్సవ గడువు ముంచుకొస్తోంది. గత నెల దసరా నుండి ప్రారంభోత్సవానికి సిద్ధమవుతున్న తరుణంలో పనులు ఆలస్యం కావడంతో కేటీఆర్ చేత ప్రారంభింపచేయటానికి అధికార యంత్రాంగం సన్నద్ధం చేస్తున్నారు.

## భద్రాద్రి రోడ్ - సత్తుపల్లి రైలుమార్గం జాతికి అంకితం చేసిన ప్రధాని

(మొదటి పేజీ తరువాయి..)

అరుణ్‌కుమార్ జైన్, జనరల్ మేనేజర్, దక్షిణ మధ్య రైల్వే, ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ డివిజనల్ రైల్వే మేనేజర్ ఎ.కె.గుప్తా, ఇతర సీనియర్ రైల్వే అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మాట్లాడుతూ.. శనివారం తెలంగాణ రాష్ట్ర ప్రజలకు చాలా ముఖ్యమైన రోజని, అనేక కీలక అభివృద్ధి పథకాలు రూ.10వేల కోట్లు దేశ సేవకు అంకితం చేస్తున్నాం. గడిచిన 8 ఏళ్లలో దేశ సర్వతో ముఖాభివృద్ధికి ఎన్‌డిఎ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని, దీంతో భారత్ త్వరలో ప్రపంచంలోనే 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించేందుకు మార్గం సుగమం చేసిందని ఆయన పేర్కొన్నారు. ముఖ్య విశేషాలను వివరిస్తూ ప్రధాన మంత్రికి సంక్షిప్త ప్రదర్శనను అందించారు. భద్రాచలం రోడ్– సత్తుపల్లి లైన్ గనుల నుండి రైల్ లోడింగ్ టెర్మినల్ వరకు రోడ్డు రవాణాను పూర్తిగా తొలగించడంలో రోడ్డు మార్గాల ద్వారా బొగ్గు రవాణాకు సంబందించిన సమస్యను తగ్గించడంలో కూడా సహాయపడుతుందని, ఓపెన్ కాస్ట్ గని వద్ద ఉన్న రైల్వే టెర్మినల్ నుండి ఇప్పుడు బొగ్గును నేరుగా కన్వేయర్ల నుండి పొందే బొగ్గు ద్వారా రవాణా చేయవచ్చునని, 200ల ఎంటీల కంటే ఎక్కువ బొగ్గు నిల్వలతో, ఈ ప్రాజెక్టు రాబోయే 30 సంవత్సరాలలో రైల్వే ద్వారా బొగ్గు రవాణాకు సహాయ పడే అవకాశం ఉందని, కొత్త లైన్ సెక్షన్‌లో 10 ప్రధాన వంతెనలు, 37 చిన్న వంతెనలు, 40 రోడ్ అంతర్ బ్రిడ్జిలు, 07 రోడ్ ఓవర్ బిఆర్‌లు ఉన్నాయి.

# రాష్ట్ర స్థాయి క్రీడలకు నిలయంగా భద్రాద్రి

**-గిరి బిడ్డల ప్రగతికి ప్రభుత్వం పెద్దపీట**
**-అట్టహాసంగా గిరిజన గురుకుల రాష్ట్ర స్థాయి క్రీడలు ప్రారంభం**
**-జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలను లాంఛనంగా ప్రారంభించిన మంత్రి సత్యవతి, ఎంపీ కవిత**

భద్రాచలం ప్రభాతవార్త:

భద్రాచలం గిరిజన గురుకుల ప్రాంగణంలో తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్స్ గురుకుల బాలికల 6వ రాష్ట్రస్థాయి గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ శనివారం అట్టహాసంగా ప్రారంభమైంది. ముందుగా గురుకుల ప్రాంగణానికి చేరుకున్న తెలంగాణ రాష్ట్ర గిరిజన, మహిళ, శిశు సంక్షేమ శాఖల మంత్రులు సత్యవతి రాథోడ్‌కి ఘన స్వాగతం లభించింది. బ్యాండ్ పార్టీ, కలర్ పార్టీ, స్కౌట్స్ అండ్ గైడ్స్ బాలికలు గార్డ్ ఆఫ్ హానర్‌తో సభ ప్రాంగణం వరకు మంత్రిని తీసుకొచ్చారు. భద్రాచలం గిరిజన గురుకుల కళాశాల, పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.దేవదాసు ఈ సందర్భంగా అదికారులను, పిడి, పిఈటిలను మంత్రివర్యులు పరిచయం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సత్యవతి రాథోడ్ పోటీల ప్రారంభ సూచికగా జ్యోతి ప్రజ్వలన గావించారు. తదుపరి గిరిజన గురుకుల పిల్లలు ప్రార్థన గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యవతి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఒలంపిక్ క్రీడా పతాకాన్ని భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరయ్య ఆవిష్కరించగా, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యురాలు మాలోత్ కవిత సొసైటీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మంత్రివర్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారుల, క్రీడాకారిణిల మార్చ్ ఫాస్ట్ ద్వారా గౌరవ వందనాన్ని స్వీకరించారు. తదుపరి క్రీడాకారిణిలు లైటింగ్ ఆఫ్ టార్చ్ ప్రోగ్రాం నిర్వహించారు. అనంతరం మంత్రి సత్యవతి గిరిజన గురుకుల రాష్ట్రస్థాయి క్రీడా పోటీలను లాంఛనంగా ప్రారంభిస్తున్నట్లు ప్రకటించడంతో ఈ సందర్భంగా పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చారు. తదుపరి భద్రాచలం ఐటిడిఏ ఏపిఓ జనరల్, గిరిజన గురుకుల ప్రాంతీయ సమన్వయ అధికారి హెచ్.డేవిడ్‌రాజ్ రాష్ట్రస్థాయి క్రీడల రిపోర్టును ప్రవేశపెట్టారు. గిరిజన విద్యార్థుల సంక్షేమంకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని రాష్ట్రమంత్రి సత్యవతి రాథోడ్ వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గిరిజన విద్యార్థుల సంక్షేమంకు పెద్దపీట వేసిందని, తెలంగాణ రాష్ట్ర గిరిజన, మహిళ, శిశు సంక్షేమ శాఖ మంత్రులు సత్యవతి రాథోడ్ పేర్కొన్నారు. భద్రాచలం గిరిజన గురుకుల పాఠశాల, కళాశాల ప్రాంగణంలో గురుకులాల 6వ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలను లాంఛనంగా ప్రారంభించిన అనంతరం మంత్రి ప్రసంగించారు. చక్కని మోనూతో పౌష్టికాహారం గిరిజన బిడ్డలకు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. గతంలో 90 ఉన్న గురుకుల పాఠశాలలు ప్రస్తుతం 183 వరకు పెంచడం జరిగిందని పేర్కొన్నారు. తద్వారా నాణ్యమైన విద్యను గిరిజన పిల్లలకు అందించడం జరుగుతోందన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ కలలుగన్న విధంగా రాష్ట్రంలో విద్యా విదానం కొనసాగుతోందని ప్రశంసించారు. గిరిజన విద్యార్థినీ, విద్యార్థులు నేడు అన్ని రంగాల్లో ప్రగతి పథంలో దూసుకు వెళ్తున్నారని ప్రశంసించారు. ఇది హర్షించదగ్గ పరిణామం అని వెల్లడించారు. భవిష్యత్తులో విద్యా ప్రగతికి మరిన్ని చర్యలు చేపడతామని వెల్లడించారు. భద్రాచలం కేంద్రంగా గురుకులాల రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు జరగటం, ఈ పోటీలను పకడ్బందీగా నిర్వహించేలా చక్కని ఏర్పాట్లు చేసిన స్థానిక అధికారులను మంత్రి ఈ సంధర్భంగా అభినందించారు. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన గిరిజన పిల్లలకు తన ఆశీస్సులు అందజేస్తున్నట్లు వెల్లడించారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని మంత్రి ఈ సందర్భంగా గుర్తు చేశారు. గిరిజన బాలబాలికలు విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని మంత్రి ఆకాంక్షించారు.



అనంతరం భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ గౌతమ్ పోట్రూ ఐఏఎస్ మాట్లాడుతూ.. గిరిజన బాలబాలికల సంక్షేమం కోసం వారిలో విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు భద్రాచలం ఐటిడిఏ ద్వారా అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యతోపాటు వారిని అన్ని రంగాల్లో తీర్చిదిద్దే ప్రయత్నం జరుగుతోందన్నారు. పకడ్బందీ ప్రణాళికతో గిరిజన విద్యా సంస్థల్లో బోధన జరుగుతోందని తెలిపారు. తద్వారా పరీక్షా ఫలితాల మెరుగుదలతో పాటు, క్రీడా, సాంస్కృతిక పరంగా వారి అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరయ్య మాట్లాడుతూ.. క్రీడలు బాలబాలికలకు ఎంతో అవసరమని సూచించారు. క్రీడలు మానసిక శారీర, ఉల్లాసానికి అవసరమని తెలిపారు. గిరిజన పిల్లలు అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యురాలు మాలోత్ కవిత మాట్లాడుతూ.. గిరిజన బాలబాలికలు చదువతోపాటు, క్రీడల్లో కూడా రానిస్తే ఎంతో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికే గిరిజన సంక్షేమంకు ఎన్నో రకాల పథకాలను అమలు చేస్తోందని వెల్లడించారు. ఇటువంటి అవకాశాలను యువత సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అందుకోవాలని కోరారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య మాట్లాడుతూ.. పిల్లలు చిన్నప్పటి నుంచే ఒక నిర్దిష్ట లక్ష్యాన్ని పెట్టుకొని ఆ దిశగా ముందుకు సాగి గమ్యస్థానాన్ని చేరుకోవాలని కోరారు. అప్పుడే జీవితానికి సార్ధకత చేకూరుతుందని వెల్లడించారు. అడిషనల్ సెక్రటరీ వి.సర్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. గిరిజన గురుకుల సొసైటీ ద్వారా విద్యా ప్రగతికి ఎన్నో విధాల ప్రయత్నం జరుగుతోందని వెల్లడించారు. ఒదువల్లే గిరిజన పిల్లలు అబివృద్ధి బాటన పయనిస్తున్నారని తెలిపారు. నాణ్యమైన విద్య గురుకులాల్లో లభిస్తోందని పేర్కొన్నారు. భద్రాచలం ఐటిడిఏ ఏపిఓ జనరల్, గిరిజన గురుకులాల ప్రాంతీయ సమన్వయ అదికారి హెచ్.డేవిడ్‌రాజ్ మాట్లాడుతూ.. భద్రాచలం ఐటిడిఏ ద్వారా ఎప్పటికప్పుడు విద్యపై ప్రత్యేక ఫోకస్ పెడుతూ గిరిజన పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయటం జరుగుతోందన్నారు. అందుకే గురుకులాలు అభివృద్ధి బాటన పయనిస్తున్నాయని వెల్లడించారు. క్రీడలు వ్యక్తిత్వ వికాసానికి, మానసిక, శారీర ధారుడ్యానికి దోహదపడతాయని పేర్కొన్నారు. గిరిజన గురుకుల రాష్ట్ర స్థాయి క్రీడల విజయవంతంకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ క్రీడల ప్రారంభోత్సవ వేడుకలో భద్రాచలం స్పెషల్ ఆఫీసర్ నాగలక్ష్మీ, భద్రాచలం గిరిజన గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ ఎం.దేవదాసు, స్టాఫ్, భద్రాచలం ఐటిడిఏ వివిధ శాఖల యూనిట్ అధికారులు, పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ గురుకుల పాఠశాలల, కళాశాలల ప్రిన్సిపాల్స్, స్టాఫ్, పలువురు పీడీలు, పీఈటీలు, క్రీడా పోటీల్లో పాల్గొనేందుకు వచ్చిన బాలికలు, వారి ఇన్చార్జిలు తదితరులు పాల్గొన్నారు.

# చెరువులో కరెంట్‌తో దొంగతనంగా చేపలవేట

## - ప్రాణభయంలో మత్స్యకారులు-ఫిర్యాదు చేసినా పట్టించుకోని పోలీసులు






**తిరుమలాయపాలెం, , ప్రభాతవార్త :**

చేపల చెరువులో దొంగతనంగా కరెంట్ సహాయంతో చేపలు పడుతుండగా మత్స్యకారులు గుర్తించి పట్టుకున్న సంఘటన చోటు చేసుకుంది. మత్స్యకారులు తెలిసిన వివరాలు ప్రకారం మండల పరిధిలోని సుద్దవాగు తండా గ్రామ పంచాయితీ ముజాయితీపురం గ్రామంలో మత్స్యకారుల సొసైటీకి సంబంధించిన పెరికల చెరువులో సుద్దవాగుతండాకు చెందిన కొంత మంది వ్యక్తులు పలుమార్లు దొంగతనంగా చేపలు పడుతూ దొరికినప్పటికి మత్స్యకారులు పెద్ద మనుషుల సమక్షంలో పంచాయితీలు నిర్వహించి వదిలేశారు. ఆయన మళ్ళీ అదే గ్రామానికి చెందిన భానోత్ కళ్యాణ్ అనే వ్యక్తి వ్యవసాయ భావుల మోటార్లకు సంబంధించిన కరెంట్ సహాయంతో చెరువులో తీగలతో చేపలను దొంగతనంగా పడుతుండగా ముజాతపురం గ్రామ మత్స్యకారులు పట్టుకొని ప్రశ్నించగా వారి నుండి విడిపించుకుని పారిపోయారు. ఈ క్రమంలో మత్స్యకారులు స్దానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసి వారం రోజులు అవుతున్నా ఇంతవరకు ఏలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. చేపల మీదనే రజీవనాధారంగా బతుకుతున్న మత్స్యకారులకు దొంగతనాలతో తీవ్రంగా నష్టపోతున్నారు. తెలంగాణ ప్రభుత్వం రూ. కోట్లు ఖర్చుపెట్టి మత్స్యకారుల ఆర్దిక అభివృద్ధికై చేప పిల్లలను ఉచితంగా అందించి చెరువులలో వదలగా అవి 3సంవత్సరాల నుండి నీళ్ళు ఎక్కువగా ఉండటంతో చేపలు పట్టేందుకు వీలు పడకపోవడంతో ఒక్కో చేప 3 నుంచి 10కిలోల వరకు ఉంటుందని ఇది అదునుగా భావించిన దొంగలు ప్రతి రోజు రాత్రి, పగలు తేడా లేకుండా చేపలు పడుతున్నారు. మత్స్యకారులు రాత్రి సమయాల్లో చెరువుకు కాపాలకు వెళ్ళాలంటే కరెంట్ తీగలు ఉంటాయని, ప్రాణభయంతో ఉంటున్నారు. ఇప్పటికైనా పోలీస్ అధికారులు వారిపై చర్య తీసుకోవాలని మత్స్యకారులు కోరుతున్నారు.

# కూతురు తిట్టిందని మనోవేదనతో తల్లి ఆత్మహత్యా యత్నం

## మంచం తెచ్చిన తంటా...




**పాల్వంచ, నవంబర్ 12 - ప్రభాతవార్త:**

తల్లీ కూతుళ్ళ ఇద్దరూ కలిసి ఉండే వారు... కుమార్తెకు పెళ్లి చేసినప్పటికీ భర్తను వదిలేసి తిరిగి తన వద్దకు వచ్చిన కూతురితో కలిసి తల్లి కూలీనాలీ చేసుకొని జీవిస్తున్నారు. అయితే వీరిద్దరి మధ్య ఓ మంచం గొడవకు దారితీసింది. మంచం గొడవ పెట్టించడం ఏంటని ఆలోచిస్తున్నారా... అవునండి... కేవలం మంచం మాత్రమే వీరి గొడవకు కారణమైంది. ఎప్పటిలాగే రాత్రి సమయంలో ఎవరికి వారు పడుకోకుండా తల్లి ఒకసారి నీ మంచంపై పడుకుంటానని కూతురితో చెప్పడం... కూతురు ససేమీరా అని నిరాకరించడంతో ఇద్దరు గొడవ పడ్డారు. మనోవేదనకు గురైన తల్లి ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకున్న సంఘటన శనివారం చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలిలా ముద్రబోయిన లక్ష్మి చెప్పిన విధంగా ఇలా ఉన్నాయి...

పాల్వంచ పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో నివాసం ఉంటున్న ముద్రబోయిన లక్ష్మి, తల్లి సురుగుల సావిత్రిలు నివాసం ఉంటున్నారు. కూతురు అయిన ముద్రబోయిన లక్ష్మికి భర్తకు గొడవలు కావడంతో తల్లీ కూతుళ్ళ ఇద్దరు కలిసి ఉంటున్నారు. ఈ నేపధ్యంలో శుక్రవారం రాత్రి సమయంలో కూరుతు, తల్లికి మధ్య గొడవ జరిగింది. కూతురుకు సంబంధించిన మంచం నాకే కావాలి అని అడిగినప్పుడు, కూతురు ఇవ్వనని చెప్పడంతో ఇద్దరి మధ్య గొడవ జరిగింది. కొద్దిసేపు గొడవ పడిన తరువాత ఇద్దరూ మామూలుగానే ఉన్నారు. అయితే కూతురు బయటికి వెళ్లిపోయిన తరువాత తల్లి సావిత్రి ఎవరూ లేని సమయంలో అరలీటర్ పెట్రోల్ తీసుకొని తన ఒంటిపై పోసుకొని నిప్పంటించుకున్నారు. చర్మం పాక్షికంగా కాలింది. స్థానిక ఎస్సై సంఘటనా స్థలానికి చేరుకొని సావిత్రిని స్థానిక గవర్నమెంట్ ఆస్పత్రికి తరలించారు. తదనంతరం పోలీసులు వారి వద్ద పూర్తి వివరాలు తెలుసుకొని, మెరుగైన వైద్యం కోసం కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు చెప్పారు.

# గంజాయి విక్రమదారులపై ఉక్కుపాదం

## ముదిగొండలో గంజాయి కలకలం.. గంజాయి విక్రయిస్తుండగా మాటు వేసి మైనర్ బాలుడు పట్టివేత



**ముదిగొండ,నవంబర్ 12, ప్రభాతవార్త :**

ముదిగొండలో ఒక్కసారిగా గంజాయి కలకలం రేపింది. గత కొంత కాలంగా గంజాయికి యువత బానిసలు అవుతున్నట్లు అధి కూడా ముదిగొండ పరిసర ప్రాంతాలకు చెందిన యువకులు ఎక్కువగా ఉన్నట్లు సమాచారం సేకరించి ముదిగొండ ఎస్సై ఒక పక్కా ప్రణాళికను రూపొందించి శుక్రవారం రోజున న్యూలక్ష్మీపురం గ్రామానికి చెందిన మైనర్ బాలుడు బైక్ పై వచ్చి వెంకటాపురం వద్ద విక్రయిస్తుండగా చాలా చాకచక్యంగా ముదిగొండ ఎస్సై తోట నాగరాజు పట్టుకున్నారు. ఈ ఘటన మరువకముందే శనివారం మరో ఘటన మఠంపల్లి గ్రామానికి చెందిన పవన్ అనే వ్యక్తి ఎమ్మార్వో ఆఫీస్‌లో రికార్డు అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు. ఇతనితో పాటు మరో వ్యక్తి చందు ఇతను హైదరాబాదులో ప్రవేట్ ఫోటో గ్రాఫర్‌గా పనిచేస్తున్నారు. వీరిద్దరూ కలిసి ఒక 6నెలలుగా ఈజీగా డబ్బు సంపాదించే మార్గంగా గంజాయిని ఎంచుకొని విక్రయిస్తున్నారు. కాగా శనివారం ముదిగొండ పరిసర ప్రాంతాలలో గంజాయి విక్రయిస్తున్నారని తెలుసుకునన ముదిగొండ ఎస్సై తోట నాగరాజు వీరిద్దరిని పట్టుకున్నారు. వీరి వద్ద నుంచి 110గ్రాముల గంజాయిని ఒక ద్విచక్ర వాహనం, 2సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని నింధితులపై కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లుగా ముదిగొండ ఎస్సై తోట నాగరాజు తెలిపారు. ముదిగొండలో కాని పరిసర ప్రాంతాలలో గాని అనుమానితులుగా ఎవరైనా కనిపిసేనత పోలీసులకు సమాచారం ఇవ్వవల్సిందిగా ఎస్సై తోట నాగరాజు మండల ప్రజలను కోరారు. గంజాయి విక్రయ దారులు ఎక్కువగా యువతనే టార్గెట్ చేస్తున్నారని, తల్లిదండ్రులు యువతపై కొంచెం దృష్టి సారించాలని ఎస్సై నాగరాజు తెలిపారు.

## ప్రభుత్వ వైద్య సేవలను వినియోగించుకోవాలి

**కామేపల్లి, నవంబర్ 12 ప్రభాతవార్త:** ప్రభుత్వ వైద్య సేవలను రోగులు, ప్రజలు వినియోగించుకోవాలని ఇండియన్ ఆర్గనైజేషన్ ఫర్ రేర్ డీసీస్ ప్రొఫెసర్ డాక్టర్ ముత్యాల రామయ్య కోరారు. సాతానిగూడెం పరిధిలోని గ్రామాల్లో శనివారం గర్భిణీ స్త్రీలకు టీకాలను వైద్య సిబ్బంది ఇవ్వడం జరిగింది.దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నటువంటి వారిని గుర్తించి వారికి మందులను ఇచ్చే కార్యక్రమం, చలికాలంలో వచ్చేటటువంటి జ్వరాలకు అప్రమత్తంగా ఉండాలని ఇంటింటికి వెళ్ళి కోరారు.వచ్చినటు వంటి రోగానికి వైద్యం లేనటువంటి వాటిని గుర్తించి వాటిపై పరిశోధన చేయడమనేది వారి యొక్క బాధ్యతగా తెలిపారు. గుర్తించడం,పరిశోధన చేయడమనేది ప్రభుత్వ బాధ్యతన్నారు.

# నేరాలు-దారుణాలు

## మద్యం దుకాణంలో చోరీ



**ములకలపల్లి, నవంబర్ 12 ప్రభాతవార్త :**

ఓ మద్యం దుకాణంలో గుర్తుతెలియని దుండగులు చోరీకి పాల్పడిన సంఘటన మండల పరిధిలోని జగన్నాధపురం పంచాయతీ రాజాపురంలో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. దీనికి సంబంధించి పోలీసులు, బాధితులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మండల పరిధిలోని పాత జిన్నెలగూడెంకు చెందిన గడ్డం నాగరాజు రాజాపురం గ్రామంలో ప్రభుత్వ అనుమతితో మద్యం దుకాణం నడుపుతూన్నడు. శుక్రవారం రాత్రి తమ వర్కర్లు దుకాణం మూసి తిరిగి శనివారం తెరిచేందుకు రావడంతో షాపు తాళం పగలగొట్టి ఉండటంతో స్టాక్‌రూంలో చూడగా మద్యం సీసాలు అపహరణకు గురైనట్లు గమనించి తనకు తెలిపారని బాధితుడు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఈ సంఘటన సమాచారం తెలుసుకున్న పోలీసులు షాపును పరిశీలించారు. మద్యం దుకాణంలో ఓపీ 1824 బాటిళ్లు, రాయల్‌స్టాగ్ 10 బాటిళ్లు, 8పీఎం 20 బాటిళ్ల మొత్తం రూ.1.90లక్షల విలువైన మద్యం బాటిళ్లను గుర్తుతెలియని దొంగలు అపహరించినట్లు ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు ఎస్సై సురేష్ కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ప్రతిభ కనబరిచిన న్యూలిటిల్ ఫ్లవర్



**వైరా,నవంబర్12,ప్రభాతవార్త:**

ప్రముఖ అంతర్జాతీయ సంస్థ ఐబిఎం వారు ఆన్‌లైన్‌లో నిర్వహించిన స్కిల్స్ బిల్డప్ ప్రోగ్రాంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన భవిత, నాగ యశ్వంత్, అమృతాబాయి, దాన్యదీపులను ఐబిఎం వారు అందజేసిన షీల్డ్‌లను మెరిట్ సర్టిఫికెట్స్‌ను పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ పి.భూమేష్ రావు, డైరెక్టర్ కుర్ర సుమన్ విద్యార్థులకు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కరస్పాండెంట్ పి.భూమేష్‌రావు, డైరెక్టర్ కుర్ర సుమన్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న కమ్యూనికేషన్ స్కిల్స్, ప్రోగ్రామింగ్ స్కిల్స్, నాయకత్వ లక్షణాలను వెలికి తీసేందుకు ప్రముఖ అంతర్జాతీయ సంస్థ ఐబిఎం వారు నిర్వహించిన స్కిల్స్ బిల్డప్ ప్రోగ్రాం ఎంతో దోహదం చేస్తుందని, ఆ కంపెనీ వారు ఇచ్చే మెరిట్ సర్టిఫికెట్స్ భవిష్యత్తులో పలు ఐటి సంస్థల ఇంటర్వ్యూలకు ఎంతగానో ఉపయోగపడతాయని, విద్యార్థులు ప్రతి ఆన్‌లైన్ ఎగ్జామ్స్‌లో పాల్గొని నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ డాక్టర్ పి.భూమేష్‌రావు, డైరెక్టర్ కుర్ర సుమన్, ప్రిన్సిపాల్ షాజీమ్యాథ్యూ, ఏవో నర్సింహారావు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం పట్టివేత

**ముదిగొండ,నవంబర్ 12, ప్రభాతవార్త :**



మండలంలోని గంధసిరి గ్రామం నుంచి ఇండిగో కారు (ఎపి 31ఎపి 4353)లో అక్రమంగా తరలిస్తున్న 9క్వింటాల రేషన్ బియ్యంనీ నేలకొండపల్లి మండలం నాచేపల్లికి చెందిన నల్లగొండ శ్రీను ఆంధ్రాకు అక్రమంగా తరలిస్తుండగా విశ్వసనీయ సమాచారం మేరకు ముదిగొండ ఎస్సై తోట నాగరాజు పట్టుకొని వాహనాలను సీజ్ చేసి స్టేషన్‌కి తరలించి నింధితులపై కేసు నమోదు చేశారు.ఈ దాడుల్లో కానిస్టేబుల్ అంజి, నరేష్ పాల్గొన్నారు.




# అర్హులందరికి దళితబంధు ఇప్పించండి

చర్ల ప్రభాతవార్త:
తెలంగాణ రాష్ట్ర శిశు, గిరిజన శాఖ మంతివర్యులు సత్యవతి రాథోడ్, యం.పి కవితకి చర్ల మండలం నుండి దళిత నాయకులు శనివారం అర్హులందరికీ దళితబంధు ఇప్పించాలని వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్‌తో మాట్లాడి అందరికి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండలం ప్రధాన కార్యదర్శి నక్కినబోయిన శ్రీనివాస్ యాదవ్, ఉపాధ్యక్షులు పోలినలంక రాజు, ఆత్మ కమిటీ చైర్మన్ పోలిన రామచంద్రరావు, పోట్రు బ్రహ్మానందరెడ్డి, సొసైటీ డైరెక్టర్ ముమ్మనేని అరవింద్, యాదల రాంబాబు, కేశవాపురం ఉపసర్పంచ్ గోసుల మురళి, మండల కార్మిక సంఘం అధ్యక్షులు ఇర్ప వసంత్, ఉద్యమ కారుడు పాశన్ మహబూబ్, మండల యూత్ కార్యదర్శి నేర్రబోయిన చంద్రశేఖర్, పట్టణ అధ్యక్షులు ముమ్మనేని సత్యనంపన్, సత్యనారాయణ రాజు, తోటమల్ల రవికుమార్, కొంబత్తిని రాము, తడికల బుల్లబ్బాయ్, గంపల రమేష్, కొంగురు సోమరాజు, రావుల కిషోర్ పాల్గొన్నారు.



## అయ్యో భవానీ ...
## దాతల కోసం ఎదురుచూపులు

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



భద్రాద్రికొత్తగూడెం జిల్లా సోంపల్లి గ్రామానికి చెందిన నడిపింటి భవాని గత నాలుగు సంవత్సరాల నుండి బోన్ టీబీతో బాధపడుతుంది. వీరిది చాలా మధ్యతరగతి కుటుంబం. రెక్కాడితే కానీ డొక్కాడని పరిస్థితి. భవానికి 6,4 సంవత్సరాల ఇద్దరు బాలికలు ఉన్నారు. వారి ఆలనా పాలనా చూసుకునే సమయంలో భవానీ మంచాన పడింది. చదువుకోవాల్సిన వయస్సుగల ఆ చిన్నారులు తల్లికి తోడుగా ఇంటి వద్దనే ఉంటున్నారు. మా అమ్మకు మెరుగైన వైద్యం అందించండి అంటూ బోరున విలపిస్తున్నారు. ఎవరైనా దాతలు ముందుకు వచ్చి మెరుగైన వైద్యం అందించి ఆర్థికంగా ఆదుకుంటారని వెయ్యి కళ్ళతో ఎదురుచూస్తున్నారు. ప్రైవేటు వైద్యం చేయించుకోలేని స్థితిలో ఈ కుటుంబం ఉంది. దాతలు పెద్ద మనస్సు చేసుకుని ఆర్థికంగా ఆదుకోవాలని భవాని తల్లి అలివేలు తన కూతురు, ఇద్దరు మనుమరాలు కోరుతున్నామని 6302372940, 9573594894 నెంబర్ ఫోన్ పే, లేదా గూగుల్ పే ద్వారా వారిని ఆదుకోవాలని అన్నారు.

## కమ్యూనిస్టు నాయకులు ముందస్తు అరెస్టు

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



బూర్గంపహాల్ మండలంలో సీపీఐ, సీపీయం నాయకులను మోదీ పర్యాటన సందర్భంగా అరెస్టు చేశారు. విభజన చట్టానికి తూట్లు పొడుతూ తెలంగాణకు అన్యాయం చేస్తూ పోరహక్కులు కాలరాస్తున్న మోడీకి తెలంగాణ ప్రజల ఉద్యమ సత్తాను మోడీకి చూపిస్తాం .. దేశ సంపదను దోపిడి చేస్తూ ఉంటే ఊరుకోం, బయ్యారం ఉక్కు కర్మాగారం, కాజీపేట కేంద్ర విద్యాలయం కోసం మోడీపై పోరాటం ఒక ఆగదు, మోడీ కమ్యూనిస్టులకు భయపడి ముందస్తు అరెస్టు చేయించడం విడ్డూరంగా ఉందని, కమ్యూనిస్టులకు అరెస్టులు కొత్త కాదని మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు, సీపీఐ జిల్లా సమితి సభ్యులు పేరాల శ్రీనివాసరావు, బూర్గంపహాడ్ మండల నాయకులు రాయల వెంకటేశ్వర్లు అన్నారు.

## సీపీఎం నుండి కోటి
## ముత్యలరావు బహిష్కరణ

చర్ల ప్రభాతవార్త:
సీపీఎం నుండి కోటి ముత్యలరావును బహిష్కరిస్తున్నట్లు సీపీఎం చర్ల మండల పార్టీ కార్యదర్శి కారం నరేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గత కొంతకాలంగా ముత్యాలరావు సీపీఎం కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారని, కమిటీలకు పిలిచినా రాకుండా తప్పుకొని తిరుగుతున్నాడని నరేష్ తెలిపాడు. సీపీఎం క్రమ శిక్షణ గురించి కమిటీలో చర్చించకుండా నిర్ణయం తీసుకోవడని, వివరణ కోసం కమిటీ వద్దకు రాకుండా సీపీఐలో చేరారు. ఎవరు ఏ పార్టీలోనైన చేరవచ్చునని ఏ తప్పు చేయకుంటే పార్టీ కమిటీలకు రాకుండా ఉండటం వలన చర్యలు తీసుకోలేదని అన్నారు. ఇకనుండి ముత్యలరావుకు సీపీఎం పార్టీ సంబంధం లేదనీ తెలిపారు.

## తప్పిన ముప్పు

**-వద్దిపేట పూసుగుప్ప రహదారిలో మందుపాతరను అమర్చిన మావోలు**

**-మందుపాతరను నిర్వీర్యం చేసిన పోలీసులు**

చర్ల ప్రభాతవార్త:



పోలీసులే లక్ష్యంగా చేసుకొని మావోయిస్టులు అమర్చిన మందుపాతరను పోలీసులు గుర్తించి నిర్వర్యం చేసారు. చర్ల మండలంలోని మారుమూల వద్దిపేట పూసుగుప్ప గ్రామాలలో ఇటీవల నూతనంగా బేస్ క్యాంపుల నిర్మాణం పూర్తి చేసుకున్నాయి. బేస్ క్యాంపుల ద్వారా నిరంతరం సిఆర్‌పిఎఫ్ పోలీసులు మావోయిస్టులే లక్ష్యంగా నిరంతరం కూంబింగ్ చేపడుతున్నాయి. కూంబింగ్ వచ్చే పోలీసుల నడవడికను కనిపెట్టిన మావోయిస్టులు వారు వెళ్లే మార్గంలో భారీ శక్తి వంతమైన మందుపాతరను అమర్చారు. మావోలు అటవి ప్రాంతంలో అక్కడక్కడ మందుపాతరలను అమర్చడం పరిపాటే కాగా పూసుగుప్ప వద్దిపేట గ్రామాలు పూర్తిగా మావోయిస్టు ప్రభావిత గ్రామాలే ఆయా గ్రామాలలో బేస్ క్యాంపు నిర్మాణాలను తొలుత మావోయిస్టులు వ్యతిరేకించారు. బేస్ క్యాంపు నిర్మాణాలు పూర్తి అయితే అట్టి గ్రామాలలో పట్టు కోల్పోవాల్సి వస్తుందని వాటికి వ్యతిరేకంగా పోరాటాలని గ్రామస్తుల వత్తిడి తెచ్చిన విషయం విధితమే మొత్తం మీద మావోయిస్టులు అమర్చిన మందుపాతరను బాంబ్ స్క్వాడ్ బృందం గుర్తించి నిర్వీర్యం చేయడంతో పెను ప్రమాదం తప్పింది.

## ఘనంగా మౌలానా అబ్దుల్‌కలాం
## ఆజాద్ జన్మదిన వేడుకలు

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :
తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ బూర్గంపహాడ్ నందు శనివారం మౌలానా అబ్దుల్‌కలాం జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికిముఖ్య అతిధిగా స్థానిక జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత, డీఎండబ్ల్యూవో కే.నంజీవరావు, మండల మైనార్టీ ప్రెసిడెంట్ ఎస్కె సాధిక్, వార్డుమెంబర్ షౌకత్ అలీ, గోనెల నాని, ముంతాజ్, దస్తగిరి, ఆరిఫ్, షహబాజ్, పాఠశాల ప్రిన్సిపాల్స్ గీతాజ్యోతి ముఖ్యఅతిదులుగా పాల్గొని అబ్దుల్ కలాం చిత్రపటానికి పులమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ శ్రీలత మాట్లాడుతూ .. దేశంలో విద్యాభివృద్ధికి మౌలానా అబ్దుల్ కలాం విశేష కృషి చేశారని, బాలికలకు విద్య అవసరమని, ముస్లీం బాలకలకు మైనార్టీ పాఠశాలలను ఏర్పరిచి ప్రభుత్వం వారి విద్యాభివృధనకి తోడ్పడుతుందని అన్నారు. మౌలానా జన్మదినాన్ని మైనార్టీలు సంక్షేమ దినంగా, జాతీయ విద్యదినోత్సవంగా జరుపుకుంటారని అన్నారు. అనంతరం పాఠశాలలో గల మూడు రోజులుగా పలు పోటీలను నిర్వహించి గెలుపొందిన విద్యార్థినిలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ముఖ్యఅతిధుల చేతులమీదుగా ప్రధానం చేశారు. షహబాజ్, భూపల్లి నరసింహారావు, గంజిబాబు, రిటైర్డ్‌మియో, తిరుపతిరావు, పాల్గొన్నారు.

## విశ్వహిందూ పరిషత్
## సభ్యత్వ నమోదు కార్యక్రమం

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :




బూర్గంపహాడ్‌లో తెలంగాణ రాష్ట్ర విశ్వహిందూ పరిషత్ అర్చక పురోహిత్ ప్రముఖ్ ఆధ్వర్యంలో విశ్వహిందూ పరిషత్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శనివారం మండల కేంద్రంలో జరిగింది. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పలువురు హిందుత్వవాదులు, రామభక్తులు నమోదు చేయించుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు ఒరుగంటి సురేష్‌కుమార్ మాట్లాడుతూ .. హిందూ సాంప్రదాయాల విషయంలో సూటిగా సమాధానం ఇచ్చే నిజమైన హిందూ రామా భక్తులు మాజేటి రామకృష్ణతో ఈ నమోదు కార్యక్రమం ప్రారంభించడం ఆనందంగా ఉందని అన్నారు. విశ్వహిందూ పరిషత్ సభ్యత్వం ప్రజలు నమోదు చేయించుకోవాలని ఆయన కోరారు. దుర్గావాహిని ప్రఖండ సంఘటన కార్యదర్శి చెక్కా కళ్యాణి, మండల సహ సంయోజక దుర్గావాహిని కార్యకర్త కొరవుర మానస, సభ్యులు చింతగౌతమి దుర్గావాహిని బృందం పాల్గొన్నారు.

## మోడీ పర్యాటన నేపథ్యంలో సీపీఐ
## నేతలు ముందస్తు అరెస్టు

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :
భద్రాచలం టౌన్ పోలీసు స్టేషన్‌లో సీపీఐ పట్టణ కార్యదర్శి ఆకోజు సునీల్‌కుమార్, పట్టణ కమిటీ సభ్యులను శనివారం రామగుండంలో మోడీ పర్యటనలో భాగంగా పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆకోజు సునీల్‌కుమార్ మాట్లాడుతూ .. విభజన చట్టానికి తూట్లు పొడుస్తూ తెలంగాణకు అన్యాయం చేస్తూ, పౌర హక్కులను కాలరాస్తున్న మోడీకి స్వాగతం పలాకాలా అని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజల ఉద్యమ సత్తాను మోడీకి చవిచూపిస్తామని, దేశ సంపదను దోచిపెడితే చూస్తూ ఊరుకోమని, బయ్యారం ఉక్కు కర్మాగారం, ఖాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, కేంద్ర విద్యాలయాల కోసం మోడీపై పోరాటం ఇక ఆగదని పేర్కొన్నారు. అరెస్టు కాబడిన వారిలో మూరాల దానియేలు ప్రదీప్, కొలిపాక శివ, భరణి హరీష్, ఏఐఎస్ఎఫ్ డివిజన్ నాయకులు మారెడ్డి గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# రాజీ మార్గమే రాజమార్గం

**మెగాలోక్ అదాలత్‌లో 1384 కేసులు పరిష్కారం**

**లోక్ అదాలత్‌లో జడ్జీలు ధీరజ్ కుమార్, కార్తీక్‌రెడ్డి**



మధిర, నవంబర్ 12, (ప్రభాతవార్త) : సమాజంలో శాంతిభద్రతల్ని కాపాడుకోవడానికి ప్రజలందరూ కక్షలు, కార్పణ్యాలకు దూరంగా ఉండి సాధ్యమైనంత వరకు కేసుల్ని ఇరుపక్షాల అంగీకారం మేరకు పరిష్కారం చేసుకోవాలని న్యాయమూర్తులు డి ధీరజ్‌కుమార్, అదనపు జూనియర్ సివిల్ జడ్జీ టీ కార్తీక్ రెడ్డి శనివారం కోరారు. మధిర కోర్టులో జరిగిన మెగాలోక్ అదాలత్‌లో 1384కేసులు పరిష్కారమయ్యాయి. జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో 732 కేసులు పరిష్కారం అయ్యాయి. క్రిమినల్ కేసులు 24, సమ్మరీ ట్రయల్ కేసులు 699 పరిష్కారం కాగా జరిమానాగా రూ. 1,78,960లు విధించారు. అదే విధంగా 8సివిల్ కేసులు, ఒక చెక్కు కేసు పరిష్కారం అయిందన్నారు. అదనపు జూనియర్ సివిల్ జడ్జీ కోర్టులో మొత్తం 659 కేసులు పరిష్కారం అయ్యాయి. అందులో సమ్మరీ ట్రయిల్ కేసులు 591కాగా, క్రిమినల్ కేసులు 66, సివిల్ దావాలు 2పరిష్కారం కాక మొత్తం రూ. 4,41,860లు జరిమానా విధించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు బి పుల్లారావు, సీనియర్ న్యాయవాదులు వాసంశెట్టి కోటేశ్వరరావు, వాసిరెడ్డి వెంకటేశ్వరరావు, సుంకు మోహన్‌దాస్, డి జగన్మోహన్‌రావు, నంబూరు జనార్దన్‌రావు, చింతల గోపాల్, దేవరపల్లి సుబ్రహ్మణ్యం, బైరవభట్ల శ్రీనివాసరావు, పళ్ళపోతుల కృష్ణారావు, నెల్లూరు రవి, టీ వెంకట్రావు, జె రమేషన, ఎం సతీష్, కే విజయ్‌కుమార్, తదితరులతో పాటు ఏపీపీలు నాగలక్ష్మీ, భద్రయ్య, మధిర సీఐ ఓ మురళి, మధిర కోర్టు సూపరిండెంటెంట్‌లు ఎంఎన్‌వీ సత్యనారాయణ, తోట వెంకన్న, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ మెగా లోక్ అదాలత్‌కు సహకరించిన అందరికీ న్యాయమూర్తులు అభినందనలు తెలిపారు.

# విద్యార్థులు పోటీకి ధీటుగా లక్ష్యాలను ఎంచుకోవాలి

**ఘనంగా పుల్లారెడ్డి**

**విద్యార్థుల ప్రెషర్స్ డే వేడుకలు**




మధిర, నవంబర్ 12, (ప్రభాతవార్త) : విద్యార్థులు ప్రస్తుత పోటీ ప్రపంచాన్ని ఎదుర్కొనే విధంగా పోటీకి దీటుగా లక్ష్యాలను ఎంచుకోవాలని భరత్ విద్యా సంస్థల అధినేత శీలం వెంకటరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ శీలం విద్యాలత, ఎంఈవో వై ప్రభాకర్‌లు శనివారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని శీలం పుల్లారెడ్డి డిగ్రీ కళాశాల విద్యార్థులు ఫ్రెషర్స్ డే కార్యక్రమానినన శ్రీలక్ష్మీపద్మావతి వెంకటేశ్వరస్వామి వారి కళ్యాణ మండపంలో నిర్వహించారు. స్థానిక కౌన్సిలర్ ధీరావత్ మాధవి విద్యా సంస్థల ప్రిన్సిపాల్‌తో కలిసి వారు జ్యోతి ప్రజ్వలన నిర్వహించి ప్రారంభించారు. అనంతరం అతిథులు మాట్లాడుతూ.... నేడు మారుతున్నన విద్య, ఉపాధి రంగాల గ్లోబలైజేషన్ పరిస్థితుల కనుగుణంగా ప్రతి విద్యార్థి భవిష్యత్ లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదవాలన్నారు. జీవితానికి డిగ్రీ విద్య పునాది లాంటిదని, దీని ద్వారానే ఉన్నత విద్యతో పాటు ఉపాధి అవకాశాలను పొందడానికి వీలౌతుందని అన్నారు. అలాగే సామాజిక సేవ బాధ్యతలను కూడా ప్రతి విద్యార్థి అలవరచుకోవాలని, మంచి ప్రవర్తన, నడవడి ప్రస్తుత విద్యార్థికి, యువతకు ప్రధాన లక్షణంగా ఉండాలని సూచించారు. భరత్ విద్యా సంస్థలలో విద్యనభ్యసించిన వేలాది మంది విద్యార్థులు ప్రపంచంలో నలుమూలల అనేక దేశాలలో ఉన్నతస్థితిలో ఉన్నారని, వారిని స్ఫూర్తిగా తీసుకుని ప్రస్తుత విద్యార్థులు కూడా ఎదగాలని అతిథులు విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక కార్యక్రమాలను విద్యార్థులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో భరత్ విద్యా సంస్థలకు చెందిన ప్రిన్సిపాల్‌లు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధికి యూటీఎఫ్ పోరాటం




మధిర, నవంబర్ 12, (ప్రభాతవార్త) : ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణ కోసం ఉపాధ్యాయ సమస్యల సాధన కోసం ఉద్యమ పోరాటాలు చేయాల్సిన అవసరం ఉన్నదని టీఎస్‌యుటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బండి నర్సింహారావు శనివారం పేర్కొన్నారు. నదిలోని టీవీఎం ఉన్న పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 9వ మండల మహాసభ నిర్వహించారు. ప్రధాన కార్యదర్శి ఏ వినోదరావు అధ్యక్షతన జరిగిన ఈసభలకు ముఖ్యఅతిథిగా టీఎస్‌యుటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బండి నర్సింహారావు హాజరైయ్యారు. ఈ మహాసభలో ప్రభుత్వ విద్యారంగం బలోపేతంకై తీసుకోవాల్సిన చర్యలు, సంవత్సర కాలంగా మండల శాఖ పని విధాన రిపోర్ట్, నూతన కమిటీ నిర్మాణం ఎజెండాగా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎన్నికల అధికారి ఏ కోటేశ్వరరావు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి షేక్ నాగూర్‌వలి, ఎం కస్తూరిబాయి, మండల ఉపాధ్యక్షులు బి నాగరాజు, ఎర్రుపాలెం అధ్యక్షులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కేసీఆర్ అండతో గులాబీ నీడలోనే కడవరకు

**-ఉద్యమ నాయకుడిగా ప్రజల మధ్యలోనే ఉంటా- మధిరలో క్యాంపు కార్యాలయంలో ప్రారంభం- తెరాస నేత బొమ్మెర**



మధిర, నవంబర్ 12, (ప్రభాతవార్త) : తెలంగాన ఉద్యమ పోరాటంలో ఉద్యమ నాయకుడిగా ఉన్న నేటి ముఖ్యమంత్రి కేసీఆర్‌తో కలిసి పనిచేశానని, ఆయన అండతో కడవరకు గులాబీ జెండా నీడలోనే ప్రజల కోసం ప్రజల మధ్యలోనే ఉంటూ పని చేస్తానని నతెరాస పొందర్ నెంబర్ బొమ్మెర రామ్మూర్తి శనివారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా తన జ్జుదినోత్సవం పురస్కరించుకొని మధిర నియోజకవర్గం కేంద్రంలో తన అనుచరులు తెరాస పార్టీ నాయకులు, అభిమానులతో కలిసి నూతనంగా క్యాంపు కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ మలివిడత ఉద్యమంలో అలుపెరుగని నాయకునిగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌తో కలిసి ముందుకు సాగానని అన్నారు. మధిర నియోజకవర్గంలో తెలంగాన ఉద్యమాన్ని బలోపేతం చేసి పోలీసులు కేసుల్లో జైలు జీవితాన్ని గడిపిన చరిత్ర తనదన్నారు. నిస్వార్థ రాజకీయ చరిత్ర కలిగిన తాను గులాబీ జెండాతోనే రాజకీయ అరంగేట్రం చేశానని కడవరకు తాను ఈ పార్టీలోనే కొనసాగుతూ ప్రజాసేవ చేసానతనని రామ్మూర్తి పేర్కొన్నారు. తన జన్మదినాన్ని పురస్కరించుకొని అభిమానులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను కొంత మంది తొలగించారని, తాను ఫ్లెక్సీలతో ఎదిగే నాయకునికానని ఈ ప్రాంత ప్రజల మనస్సులో తనకంటూ ఓ స్థానం ఉందని ఉద్వేగపూరితంగా పేర్కొన్నారు. రాజకీయాల్లో పదవులు శాశ్వతం కాదని ప్రజల మద్దతు నాయకునిగా సంపాదించుకున్న వారికి మాత్రమే భవిష్యతునత అనేది ఉంటుందని పేర్కొన్నారు. తాను ఉద్యమ కాలంలో పనిచేసిన మధిర ప్రాంతంలో ప్రజలకు సేవ చేసేందుకు తెరాస పార్టీ నాయకునిగా బాధ్యతాయుతంగా పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి అధినేత కేసీఆర్ నేతృత్వంలో ప్రభుత్వం అమలు చేసునతన్న సంక్షేమాభివృద్ధి పథకాలను ప్రజలకు చెరువ చేసేందుకు కృషి చేస్తానని బొమ్మెర రామ్మూరినత పేర్కొన్నారు. పదవులు ఉన్నా లేకపోయినా కార్యకర్తలతోనే ఉంటానని, తాను గులాబీ జెండా వీడనని, కట్టే కాలే వరకు టీఆర్‌ఎస్‌లోనే ఉంటానన్నారు. ఉద్యమ నాయకునిగా పార్టీ వ్యవస్థాపక సభ్యునిగా పార్టీకి చేసిన సేవలకు గాను ముఖ్యమంత్రి పార్టీ అధినేత కేసీఆర్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పురపాలక శాఖ మంత్రి కేటీఆర్‌ల మదిలో తనకు ప్రత్యేక స్థానం ఉన్నదని పేర్కొనన్న రామ్మూర్తి తనకు ఆయన గుర్తింపు తప్పక లభిస్తుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మధిర, ఎర్రుపాలెం, బోనకల్లు, చింతకాని మండలాల నుండి పలువురు రామ్మూరినత అభిమానులు తెరాస పార్టీ నాయకులు మాజరైయ్యారు.




## బోనకల్‌లో వామపక్ష నాయకుల అరెస్ట్



బోనకల్, నవంబర్ 12, (ప్రభాతవార్త) : ప్రధానమంత్రి మోదీ రామగుండం పర్యటనలో భాగంగా వామపక్షాల నాయకులు అరెస్ట్ అయ్యారు. అరెస్ట్ అయిన వారిలో సీపీఐ, సీపీఎం మండల కార్యదర్శి యంగల ఆనంద్‌రావు, దొండపాటి నాగేశ్వరరావు, సీపీఐ జిల్లా సమితి సభ్యులు తూము రోషన్‌కుమార్, సీనియర్ నాయకులు జక్కా నాగభూషణం, వామపక్ష నాయకులు గుగులోత్ నరేష్, తోటపల్లి ఆనంద్‌రావు, ఆకెన పవన్ తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు ఎన్నికల సమీక్షలో పాల్గొన్న జవ్వాజి



మధిర, నవంబర్ 12, (ప్రభాతవార్త) : మునుగోడు ఎన్నికల అనంతరం ఫలితాలపై టీపీసీసీ ఆధ్వర్యంలో శుక్రవారం సమీక్షా సమావేశాన్ని హైదరాబాదులోని గాంధీభవన్‌లో నిర్వహించారు. రేవంత్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ సమీక్షలో మునుగోడు ఎన్నికల ఇన్‌చార్జీ లుగా, ప్రచార బాధ్యతలు నిర్వహించిన వారి నుండి వివిధ అంశాలపై వివరణ అడిగి తెలుసుకున్నారు. తనకు అప్పగించిన బాధ్యతలను నిర్వహించిన మధిర మాజీ మండల కమిటీ అధ్యక్షులు జవ్వాజీ ఆనందరావును ప్రత్యేకంగా అభినందించారు. రానున్న ఎన్నికల్లో పార్టీ గెలుపుకు నియోజకవర్గాలలో సమిష్టిగా పనిచేసే పార్టీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని రేవంత్‌రెడ్డి సూచించినట్లు జవ్వాజి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ కార్యదర్శి కర్లపూడి అప్పారావు, దొర్నాల రవి తదితరులు పాల్గొన్నారు.

## నేడు కాకతీయ కమ్మ సంఘం వన సమారాధన



మధిర, నవంబర్ 12, (ప్రభాతవార్త) : మధిర కాకతీయ కమ్మ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం కృష్ణాపురం మామిడితోటలో వనసమారాధన నిర్వహిస్తున్నట్లు కాకతీయ కమ్మ సంఘం గౌరవాధ్యక్షులు పుతుంబాకా కృష్ణప్రసాద్, ప్రధాన కార్యదర్శి గద్దం రమేష్, నాయకులు చెరుకూరి నాగార్జున, బోజడ్ల అప్పారావు, మేడా వెంకటేశ్వర రావు, కరానటి అశోక్, బజాజ్ వెంకటరావు, నర్సింహారావు, నంబూరి శేఖర్‌రావు తదితరులు పాల్గొన్నారు. వన సమారాధన కోసం వచ్చే వారి కోసం మధిర ముఖ్యమైన కూడళ్ళ నుండి బస్సు సౌకర్యం ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్మ సోదరి సోదరులందరూ పాల్గొని విజయవంతం చేయవల్సిందిగా వారు కోరారు.

## రేషన్ డీలర్ల ఎంపిక పరీక్ష

ముదిగొండ, నవంబర్ 12, (ప్రభాతవార్త) : మండలంలోని నూతనంగా ఏర్పాటు చేయబోతున్న ఫౌరసరఫరాల దుకాణాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రెవిన్యూ అధికారులు ఏర్పాటు చేసిన ఎంపిక రాత పరీక్షకు రాఘవాపురం, గంధసిరి, వల్లబి, చిరుమర్రి గ్రామాలకు చెందిన అభ్యర్థులు హాజరైనారు. ఈ దుకాణాలకు మొత్తం 121మంది దరఖాసునత చేసుకోగా 116మంది పరీక్షకు హాజరైనట్లు నాయబ్ తహశీల్దార్ దామోదర్ తెలిపారు.




## అక్రమ అరెస్టులను ఖండించిన ఇఫ్టూ నాయకులు

కొత్తగూడెం టౌన్, నవంబర్ 12 - ప్రభాతవార్త:




కార్మిక ప్రజా ఉద్యమ నాయకుల అక్రమ అరెస్టులను ఇఫ్టూ నాయకులు ఖండించారు. అరెస్టు చేసిన నాయకులను బేషరతుగా విడుదల చేయాలని ఇఫ్టూ, హెచ్ఎంఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఇఫ్టూ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో కందగట్ల సురేందర్, విశ్వనాథం, ఆసీఫ్‌లు మాట్లాడుతూ... రైతు, కార్మిక చట్టాలను కాలరాస్తూ కార్పోరేట్ సంస్థలకు అనుకూలంగా వ్యవహరిస్తున్న ప్రధాని మోడీ తెలంగాణలోని రామగుండం ఎరువుల కర్మాగారం ఆర్ఎఫ్‌సీఎల్ ప్రారంభోత్సవానికి రావడానికి వ్యతిరేకిస్తూ నిరసన తెలుపుతున్న వారిని అడ్డుకోవడం సరికాదన్నారు. వెంటనే ఇఫ్టూ నాయకులు శ్రీనివాస్, రియాజ్ అహ్మద్, కృష్ణ, ఆకుల వెంకన్న, బ్రహ్మానందం, తోకల రమేష్, అశోక్, తోడేటి నాగేశ్వరరావు, దుంపల మోహన్‌రావు, తోడేటి నాగేశ్వరరావు, దుంపల మోహన్‌రావు, ఏదులాపురం గోపాలరావు, సిద్దులను పోలీసులు అరెస్టు చేశారని, వెంటనే వారిని విడుదల చేయాలన్నారు మోత్కూరి మల్లికార్జున్‌రావు, భూక్యా కిషన్, ఈదునూరి సంజీవరావులు పాల్గొన్నారు.

## మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా మురళి

జూలూరుపాడు, నవంబర్ 12 - ప్రభాతవార్త:



మండలానికి చెందిన బాపట్ల మురళిని తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమిస్తూ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవయ్య నియామక పత్రం అందించారు. శనివారం జిల్లా అశ్వారావుపేటలో జరిగిన మున్నూరు కాపు కార్తీక మాస వనమహోత్సవ కార్యక్రమంలో ఈ నియామక పత్రం అందజేశారు. దశాబ్ద కాలంగా మున్నూరుకాపు సంఘానికి చేస్తున్న సేవలను గుర్తించి బాధ్యతలు అప్పగించారు. తనకు ఈ అవకాశం కల్పించడం పట్ల మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, సంగం రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవయ్య, సంగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆకుల గాంధీ, కొత్త లక్ష్మణ్‌పటేలకు కృతజ్ఞతలు తెలిపారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

జూలూరుపాడు, నవంబర్ 12 - ప్రభాతవార్త:

జూలూరుపాడు గ్రామ శివారులో ఉన్న వ్యవసాయ పొలాల వద్ద ఒక వ్యక్తి అపస్మారక స్థితిలో పడి ఉన్నాడని ఈ నెల 5వ తేదీన జూలూరుపాడు పోలీసులకు సమాచారం అందింది. దీంతో ఎస్సై పోటు గణేష్ తన సిబ్బందితో అక్కడికి చేరుకొని సదరు వ్యక్తిని చూసి వెంటనే ఆస్పత్రికి తరలించారు. ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో 108 ద్వారా కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అప్పటి నుంచి చికిత్స పొందుతున్న ఆయన శనివారం ఉదయం 9 గంటలకు మరణించాడు. ఈ వ్యక్తి గురించి ఎలాంటి ఆధారాలు, పేరు, ఊరు తెలియనందున గుర్తు తెలియని శవంగా మార్చురీలో ఉంచామని తెలిపారు.

## ఆర్‌సీహెచ్‌పీలో హెల్త్‌క్యాంపు

కొత్తగూడెం టౌన్, నవంబర్ 12 - ప్రభాతవార్త:




సింగరేణి కొత్తగూడెం ఏరియా ఆర్‌సీహెచ్‌పీలో బీఎంఎస్ ఆధ్వర్యంలో సింగరేణి కార్మికులు, డీఎల్ఆర్ కార్మికులకు హెల్త్ క్యాంపును నిర్వహించారు. సింగరేణి వైద్యులు, హెల్త్ సిబ్బంది పాల్గొని వారికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందించారు. ఇందుకు సహకరించిన జీఎంకు ధన్యవాదాలు తెలిపారు. డీవైజీఎం వెంకటేశ్వర్‌రావు, ఎస్ఈ విశ్వేశ్వరరావు, లింగ, అజ్మీరా శ్రీనివాసరావు, సింగరేణి కార్మికులు, కార్మిక నాయకులు మొగిలిపాక రవి, పిట్ సెక్రటరీ కుమార్, నర్సింహారావు, నర్సయ్య, కొత్తూరు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌లో మొత్తం 2065 కేసులు పరిష్కారం

కొత్తగూడెం లీగల్, నవంబర్ 12 - ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్ని కోర్టుల్లో మొత్తం 2065 కేసులు లోక్ అదాలత్ ద్వారా పరిష్కా రం అయ్యాయని న్యాయ మూర్తులు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మోటార్ వాహన ప్రమాద పరిహారం రూ.60,43,000, చెక్ బౌన్స్ కేసులో రూ.16,80,000, ఎక్సైజ్ కేసులో రూ.95 వేలు, ప్రీ లిటిగేషన్ కేసులలో రూ.82,07,865 పరిహారంగా వచ్చాయని తెలిపారు.

## కిరాణాషాపు యజమాని ఇంట్లో చోరీ

కొత్తగూడెం క్రైం, నవంబర్ 12 - ప్రభాతవార్త:

పాతకొత్తగూడెంలోని మార్వాడీ సత్రం దగ్గర కిరాణాకొట్టు యజమాని జగన్ ఇంట్లో చోరీ జరిగింది. మూడు తులాల బంగారం, రూ.50 వేల నగదు చోరీకి గురైనట్లు యజమాని తెలిపారు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంటి బయట షట్టర్ పగులగొట్టి లోనికి చొరబడి దొంగలు ఈ దారుణానికి పాల్పడినట్లు తెలిపారు. ఈ మేరకు వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు.

## మతోన్మాద శక్తులకు తెలంగాణలో స్థానం లేదు

కొత్తగూడెం క్రైం, నవంబర్ 12 - ప్రభాతవార్త:




మతోన్మాద శక్తులకు తెలంగాణలో స్థానం లేదని, జాతి సంపదను కార్పోరేట్లకు దోచిపెడుతున్న బీజేపీకి దేశాన్ని పాలించే అర్హత లేదని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అన్నారు. మోడీ పర్యటన నేపధ్యంలో సీపీఐ, సీపీఎం నేతల అరెస్టు, పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లో సీపీఐ, సీపీఎం నాయకులు నిరసన తెలిపారు. విభజన చట్టాలను తుంగలో తొక్కి రాజకీయ కక్షతో తెలంగాణకు అడుగడుగునా అన్యాయం చేస్తున్న నరేంద్రమోడీకి తెలంగాణ గడ్డపై అడుగుపెట్టే నైతిక హక్కు లేదని అన్నారు.నోట్ల రద్దు, జీఎస్టీ, బ్యాంకుల విలీనం, రైతు చట్టాలు, అగ్నిపథ్ లాంటి అనాలోచిత విధానాలతో ప్రజాజీవనం అస్తవ్యస్తమైందన్నారు. పెట్రోల్, డీజిల్,. గ్యాస్ నిత్యావసర వస్తువులు, రైల్వే ఛార్జీలపెంపు లాంటి చర్యలు అదానీ, అంబానీలను కేబురులను చేర్చే దేశ ప్రజలను దివాలా తీయించాయన్నారు. తెలంగాణకు ఏ ఒక్క మేలు చేయకుండా తెలంగాణలో మోడీ అడుగుపెట్టడం ముమ్మాటికి తెలంగాణ ప్రజలకు చీకటి రోజని అన్నారు. సాబీర్‌పాషా,బందెల నర్సయ్య, వెంకటేశ్వర్లు, వై.శ్రీనివాస్‌రెడ్డి, సలిగంటి శ్రీనివాస్, వీరస్వామి, కందుల భాస్కర్, కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, దీటి లక్ష్మీపతి, గుండు శ్రీనివాస్, ఎస్‌కే ఫహీం, నాయకులు పాల్గొన్నారు.

## నేడు బ్రాహ్మణ సమాఖ్య కార్తీక వనసమారాధన

కొత్తగూడెం, నవంబర్ 12 - ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సమాఖ్య అనుబంధ కొత్తగూడెం బ్రాహ్మణ సమాఖ్య ఆధ్వర్యంలో ఆదివారం నాడు కార్తీక వనసమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సమాఖ్య అధ్యక్షుడు హరిప్రసాద్, ఎస్వీ రమణమూర్తిలు తెలిపారు. రైటర్‌బస్తీ గణేశ ఆలయంలో శనివారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. కార్తీకమాసం హరిహర స్వరూపమని, అత్యంత ప్రీతిపాత్రమైందని, ఈ మాసంలో చేసే ఏ దానమైనా కోటిరెట్లు పుణ్యం వస్తుందని అన్నారు. రైటర్‌బస్తీలో ఉన్న శ్రీ గణేష దేవాలయంలో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య నాయకులు ఉమామహేశ్వరరావు, ఎస్‌యాబీ శర్మ, రాంప్రసాద్, సత్యనారాయణమూర్తి, కృష్ణార్జున్‌రావులు పాల్గొన్నారు.

## రైళ్లను వెంటనే పునరుద్ధరించాలి

కొత్తగూడెం, నవంబర్ 12 - ప్రభాతవార్త:



కరోనా సమయంలో నిలిచిపోయిన రైలు సర్వీసులను వెంటనే పునరుద్దరించాలని బీజేపీ నాయకులు కోరారు. కొల్హాపూర్ ఎక్స్‌ప్రెస్, ప్యాసింజర్ రైళ్లను వెంటనే పునరుద్దరించాలని దక్షిణ మధ్య రైల్వే అధికారులను కోరారు. రైలు సర్వీసులను రద్దు చేయడం వల్ల ప్రయాణీకులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, అదే విధంగా కొత్తగూడెం నుంచి డోర్నకల్ మధ్యలో ఉన్న అన్ని స్టేషన్లలో రైళ్లు ఆగేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు కోనేరు సత్యనారాయణ, నాయకులు జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## జీఎస్ఆర్ ట్రస్టు ద్వారా క్షయ రోగులకు కిట్లు పంపిణీ

లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 12 - ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ డాక్టర్ జీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ డాక్టర్ గడల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శనివారం శ్రీనగర్ జనహిత ప్రాంగణంలో 235 మంది క్షయ రోగులకు కిట్లు పంపిణీ చేశారు. ఆరు నెలల పాటు ప్రతీ నెల ఒకటో తేదీ నుంచి ఐదో తేదీలోపు ఈ కిట్లను జీఎస్ఆర్ ట్రస్టు ద్వారా అందజేయడం జరుగుతుందన్నారు. మంత్రి హరీష్‌రావు తన నియోజకవర్గం సిద్దిపేటలో క్షయ రోగులకు కిట్లు పంపిణీ చేశారని, ఆయన స్ఫూర్తితోనే ఈ కార్యక్రమం ప్రారంభించానని అనారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నాగరాజు, అధికారులు, రోగులు పాల్గొన్నారు.

## విలేఖరిని పరామర్శించిన గడల

లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 12 - ప్రభాతవార్త:



మండలంలోని సూర్య పత్రిక విలేఖరి పాషాను హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాస రావు పరామర్శించారు. జీఎస్ఆర్ ట్రస్టు ద్వారా పూర్తి వైద్యం చేయించిన తరువాత కోలుకొని తన ఇంటికి వచ్చిన విషయం తెలుసుకున్న ఆయన పాషా కుటుంబ సభ్యులతో మాట్లాడారు. జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టులకు హెల్త్ పరంగా ఎటువంటి అవసరం వచ్చినా తనకు వెంటనే కాల్ చేయాలని, మీకు సత్వరమే కావాల్సిన వైద్యం అందజేయడానికి సిద్దంగా ఉన్నట్లు తెలిపారు.

# స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో చేరికలు

చుంచుపల్లి, నవంబర్ 12 - ప్రభాతవార్త: చుంచుపల్లి మండలం వెంకటేశ్వర కాలనీ నుంచి 30 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నాయి. టీపీసీసీ మెంబర్ ఎడవల్లి కృష్ణ పాల్గొని వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. స్వచ్ఛందంగా ప్రజలు పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారని, కాంగ్రెస్ పార్టీలో చేరడం చాలా సంతోషకరంగా ఉందని, రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ముందుకు వెళ్ధామని, పార్టీలో చేరిన వారికి ఏ ఆపద వచ్చిన ఏ కష్టం వచ్చినా తాను ముందుంటానని ఎడవల్లి అన్నారు. ఫక్రుద్దీన్, మహ్మద్ రజాక్, చోటే మియా, యాకూబ్, హమమూద్ ఆలీ, షేక్ యూనిస్, అజిత్, కలీం, ఇస్మాయిల్, జమీల్, మహ్మద్ తాజుద్దీన్, బబ్లూ, ఇమ్మాన్యుల్, వాసు,



సురేష్, అజీం, సున్నం సీతారాములు, రామకృష్ణ, గుగులోత్ కేశవ్, శ్రీకాంత్, శ్రీనివాస్, రాజు, రాంబాబు, నగేష్, గణేష్, నరసింహాలు ఉన్నారు. రాయల శాంతయ్య, ఆంతోటి పాల్, బొమ్మిడి మల్లికార్జున్, నూకల రంగారావు, సకినాల వెంకటేశ్వరరావు, గిన్నారపు నాగేందర్, జలీల్, సిరంగి శ్రీనివాస్, కొప్పుల రమేష్‌లు పాల్గొన్నారు.

## టీవీపీఎస్ ఆధ్వర్యంలో దివ్యాంగ సంకల్ప దీక్షకరపత్రం ఆవిష్కరణ

కొత్తగూడెం, నవంబర్ 12 - ప్రభాతవార్త:



తెలంగాణ విభిన్న ప్రతిభావంతుల సంఘం ఆధ్వర్యంలో ఈనెల 15వ తేదీన కొత్తగూడెం రైల్వే స్టేషన్ ఆటో యూనియన్ అడ్డాలో నిర్వహించనున్న దివ్యాంగ సంకల్ప దీక్ష కరపత్రాన్ని శనివారం టీపీసీసీ మెంబర్ ఎడవల్లి కృష్ణ ఆవిష్కరించారు. ఆయన స్వగృహంలో ఆవిష్కరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దివ్యాంగుల హక్కులను అమలు చేయడంలో పూర్తిగా విఫలమాయ్యయని, ముఖ్యంగా టీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాలతో పాటు దివ్యాంగులను సైతం మోసం చేస్తుందని, దివ్యాంగులు ఉద్యోగ అవకాశాలు, ఉపాధిలో అనేక సమస్యతో బాధపడుతున్నారని, దివ్యాంగులు తమ డిమాండ్ల సాధనకై రోడ్డెక్కే దుస్థితి కల్పించిన టీఆర్ఎస్ ప్రభుత్వం సిగ్గుపడాలని, కాంగ్రెస్ ప్రభుత్వంలో దివ్యాంగులందరికీ పింఛన్ అందిస్తే టీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత వివిధ రకాల కారణాలతో ఉన్న పింఛన్లను తొలగించి సగం మందికి మాత్రమే ఆసరా పెన్షన్ ఇస్తుందని అన్నారు. ఉండపనేని సతీస్, అబ్దుల్ నయీం, శ్రీను, అజారుద్దీన్, ఆల్తాఫ్, రవి, పాల్గొన్నారు.

## డబ్ల్యూపీఎస్ ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలు

కొత్తగూడెం, నవంబర్ 12 - ప్రభాతవార్త: సింగరేణి కొత్తగూడెం ఏరియా డబ్ల్యూపీఎస్ అండ్ జీఏ ఆధ్వర్యంలో గౌతంపూర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్‌లో రీజినల్ స్థాయి వాలీబాల్ పోటీలను ఏరియా టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, సీనియర్ పీవో మజ్జి మురళి పాల్గొని ప్రారంభించారు. క్రీడాకారులు ఆటలు రెగ్యులర్‌గా ఆడటం వల్ల మంచి ఫిట్‌నెస్‌ను మెరుగుపర్చుకోవడం జరుగుతుందని, రీజినల్ సేథ్ధాయి వాలీబాల్ క్రీడల్లో పాల్గొంటున్న క్రీడాకారులందరూ మంచి క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని, తరువాత జరిగే కోలిండియా స్థాయి పోటీల్లో కూడా విజయం సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ రాజశేఖర్, జనరల్ కాప్టెన్ కే.శ్రీనివాస్‌రెడ్డి, ప్రేంకుమార్, అశోక్, మహేష్, ఆర్గనైజర్లు, కొత్తగూడెం ఏరియరా క్రీడాకారులు పాల్గొన్నారు



## ప్రైవేట్ విద్యాసంస్థల అధిక ఫీజులు అరికట్టాలి: కామేష్

కొత్తగూడెం, నవంబర్ 12 - ప్రభాతవార్త:



ప్రైవేట్ విద్యాసంస్థల అధిక ఫీజులు అరికట్టాలని, విద్యాహక్కు చట్టం 2009ను పకడ్బందీగా అమలు చేయాలని బీఎస్పీ రాష్ట్రప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు. శనివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రైవేట్ విద్యాసంస్థలపై అధికారుల పర్యవేక్షణ లేకోవడంతో విద్యాసంస్థలు రెచ్చిపోయి అధిక ఫీజులు చేస్తున్నారని ఆరోపించారు. ప్రతీ విద్యాసంస్థలో ఫీజులు సంబంధించిన వివరాలు నోటీస్ బోర్డులో పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో నాగుల రవికుమార్, చేనిగరపు నిరంజన్‌కుమార్, వంగా రవిశంకర్, పవన్‌కల్యాణ్‌లు పాల్గొన్నారు.

## మెయిన్ వర్క్‌షాప్‌లో టీబీజీకేఎస్ నిరసన

కొత్తగూడెం, నవంబర్ 12 - ప్రభాతవార్త:



తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం కార్పోరేట్ ఏరియా ఉపాధ్యక్షుడు సోమిరెడ్డి నాయకత్వంలో మెయిన్ వర్క్‌షాప్ కార్మికులు, సెంట్రల్ వర్క్‌షాప్ కార్మికులు టీబీజీకేఎస్ కండువాలు కప్పుకొని మోడీ గో బ్యాక్.. మోడీ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. మోడీ పాలనలో దేశం అదోగతి పాలవుతుందని, అభివృద్ధి చెందుతున్న తెలంగాణను చూసి ఓర్వలేకనే మోడీ తెలంగాణ పట్ల అక్కసు చూపుతున్నారరన్నారు. కార్మికులకు కొత్త వేజ్‌బోర్డు ప్రకటనలో జాప్యం చేస్తున్నారని, శ్రమించి పనిచేసే కార్మికులకు ఇన్‌కం ట్యాక్స్ లేకుండా చేయాలని అన్నారు. సీఎం కేసీఆర్ పాలనలో సింగరేణి కార్మికులకు మంచి జరుగుతుందని, కార్మికుల సంక్షేమం కోసం ఆయన కృషి అమల్యూమని అన్నారు. ఈ కార్యక్రమంలో జేబీ మోహన్, సుధాకర్‌రెడ్డి, తిరుపతిరావు, వలస కుమార్, మధుసూధన్‌రావు, హమీద్, జే.శ్రీనివాస్, వెంకటరెడ్డి, వెంకటప్పయ్య, శ్రీనివాస్, సుధాకర్, సునీష్, సుభాకర్, శ్రీనివాస్‌రెడ్డి, ఆనంద్, కోదండరాం, బీఎస్ఎన్ రెడ్డిలు పాల్గొన్నారు.




## తెలంగాణలోకి మోడీ రావడానికి వీల్లేదు

సుజాతనగర్, నవంబర్ 12 - ప్రభాతవార్త:




తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసిన మోడీకి తెలంగాణ రాస్ట్రానికి రావడానికి వీల్లేదని ఎస్ఎఫ్ఐ నాయకులు అన్నారు. నూతన జాతీయ విద్యా విధానం రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలో ప్రదర్శన నిర్వహించారు. మోడీ గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు. డివిజన్ అధ్యక్షుడు బోడ అభిమిత్ర, జమ్మి యశ్వంత్, వెంకట్, సాయి, రామకృష్ణ, పవన్ కల్యాణ్‌లు పాల్గొన్నారు.

## మండలంలో మాజీ ఎమ్మెల్యే విస్తృత పర్యటన

జూలూరుపాడు, నవంబర్ 12 - ప్రభాతవార్త:



జూలూరుపాడు మండలంలో మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్ శనివారం విస్తృతంగా పర్యటించారు. బేలపాడు పంచాయతీ పంతులుతండా గుగులోత్ లక్ష్మా అనారోగ్యంతో చనిపోయారని, అతని మృతదేహాన్ని ఆయన సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. కాకర్ల గ్రామానికి చెందిన వందనపు సత్యనారాయణ కుటుంబాన్ని పరామర్శించారు. గుండ్లరేవులో కృష్ణ కుటుంబాన్ని పారమర్శించారు. ఆయన వెంట చావా వెంకటరామారావు, మూడ్ చిట్టిబాబు, బాదావత్ బుజ్జి బాలాజీ, దుద్దుకూరి నాగేశ్వరరావు, నిమ్మటూరి కనకయ్య, మాలోత్ నరసింహారావు, గుమ్మడి మహేష్, నాగేశ్వరరావు, నాగేంద్రబాబు, సుందర్, మిర్యాల ఫ్రాన్సిస్‌లు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 12 - ప్రభాతవార్త: రైతుల నుంచి ధాన్యం సేకరించేందుకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండె వీరహన్మంతరావు అన్నారు. మండలంలోని హేమచంద్రాపురం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. సొసైటీ ఆధ్వర్యంలో సుజాతనగర్, వేపలగడ్డ, సింగభూపాలెం, గరీబ్‌పేట, పెనగడప, చుంచుపల్లి, పెనుబల్లి, హేమచంద్రాపురం, రేగళ్ల, చాతకొండ గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కూచిపూడి జగన్, సొసైటీ సీఈవో సారయ్య, మానిటరింగ్ అధికారి సందీప్‌కుమార్, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



# చెట్టంత చుట్టం



ప్రభాతవార్త, ఖమ్మం రూరల్ :

**2018** శాససభ ఎన్నికల్లో తన పురిటి గడ్డ పాలేరు నుంచి రాజకీయ అరంగేట్రం చేసిన కందాల ఉపేందర్‌రెడ్డి తన నియోజకవర్గంలో తిరుగులేని పట్టును సాధించగలిగారు. ఎందరో రాజకీయ ఉద్దండులకు నిలయమైన పాలేరులో కందాళ నిలదొక్కుకోవడం కష్టమే అనుకున్న తరుణంలో విమర్శకుల నోళ్ళకు తాళం వేస్తూ బలమైన పునాదులు వేసుకోగలిగారు. ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన అజెండాగా నిత్యం ప్రజల్లో ఉంటూ వారి కష్టసుఖాలలో పాలుపంచుకున్న తీరు ఆయనను తిరుగులేని నాయకుడిగా నిలబెట్టింది. శాసన సభ్యునిగా ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందేలా కృషి చేస్తూనే ప్రజల అత్యవసరాలను తన సొంత డబ్బును వెచ్చిచండం ద్వారా ఎమ్మెల్యేకు తమ కష్టం చెప్పుకుంటే తక్షణమే తీరుస్తారన్నా భరోసా కల్పించగలిగారు. ముఖ్యంగా నియోజకవర్గంలో ఆపదలో ఉన్న కుటుంబాలను గుర్తించి ఆర్థిక సాయం చేయడం ద్వారా ప్రజల అభిమానాన్ని మరింత చూరగొనగలిగారు.



## ఆర్థిక సాయంగా రూ.5కోట్లు

పాలేరు నియోజకవర్గంలో వివిధ కారణాలతో చనిపోయిన వారి కుటుంబాలకు తక్షణమే ఆర్థిక సాయం అందించేలా ఎమ్మెల్యే కందాళ ప్రత్యేక కార్యక్రమం చేపట్టారు. గడిచిన నాలుగేళ్ళ కాలంలో నిరంతరంగా ఈ సాయం అందజేసే కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. నియోజకవర్గంలో ఇప్పటికి **5400**కుటుంబాలకు పదివేల చొప్పున రూ. **5.40**కోట్ల ఆర్థిక సాయాన్ని అందజేయడం ద్వారా తన దయా గుణాన్ని చాటుకున్నారు.



## విద్యార్థులకు వెన్నుదన్నుగా..

ప్రభుత్వ ఉద్యోగాలకు సన్నద్ధమయ్యో అభ్యర్థులతో పాటు నియోజవర్గంలో నిరుపేద విద్యార్థుల చదువులకు ఎమ్మెల్యే కందాళ వెన్నుదన్నుగా నిలిచారు. పోటీ పరీక్షకు సిద్ధమయ్యే పేద అభ్యర్థుల కోసం రూ. **1.20**కోట్లలతో శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడంతో పాటు వారికి భోజన, స్టడీ మోటిరీయల్ అందించడం ద్వారా తన ఉధారతను చాటుకున్నారు. పరీక్ష సమయంలో పదో తరగతి విద్యార్థులు చదువుకోవడానికి వీలుగా అవకాశాలు కల్పించడంతో పాటు రూ. పదిలక్షలతో వారికి అల్పాహారం ఏర్పాటు చేశారు. ఎస్ఐ, కానిస్టేబుల్ పోటీ పరీక్షలకు ఉత్తీర్ణులైన **260** మంది అభ్యర్థుల కోసం తన సొంత నిధులతో గ్రౌండ్‌ను ఏర్పాటు చేయడమే కాకుండా నిష్ణాతులైన అథ్లేటిక్స్ శిక్షకులచే ప్రత్యేక శిక్షణ ఇప్పించారు. పేద విద్యార్థులకు అందుబాటులో ఉండే విధంగా ప్రతి గ్రంథాలయానికి స్టడి మెటిరీయల్‌అందజేయడం ద్వారా విద్యార్థుల చదువులపై తన ఆసక్తిని చాటుకున్నారు. మరో వైపు నిరుద్యోగ యువతీ యువకులకు ఖమ్మం, హైదారాబాద్, బెంగుళూరు వంటి నగరాలలోని పలు ప్రయివేటు కంపెనీలలో ఉద్యోగ అవకాశాలనూ కల్పించారు.



## వైద్య సేవలకు ప్రత్యేక ఏర్పాట్లు

**వివిధ రకాల జబ్బులతో ఇబ్బందులు పడే ప్రజానికానికి మెరుగైన వైద్యం అందించేలా ఎమ్మెల్యే కందాల ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. నియోజకవర్గం నుండి అనారోగ్య కారణాలతో హైదరాబాద్ వెళ్ళేవారికి ఈ ఏర్పాటు చేశారు. వైద్య సేవల నిమిత్తం హైదరాబాద్‌లో ప్రత్యేకంగా ఇద్దరు సహాయకులను ఏర్పాటు చేయడంతో పాటు ఆస్పత్రి ఖర్చు విషయంలోనూ అండగా నిలుస్తున్నారు.**

## సొంత నిధులతో డొంక రోడ్లు

ప్రభుత్వ పరంగా మంజూరయ్యో రోడ్లతోపాటు రైతులకు ఇబ్బందిగా ఉన్న డొంకరోడ్లను తన స్వంత నిధులతో ఏర్పాటు చేయడం ద్వారా కర్షకుల కష్టాలను తీర్చగలిగారు. రైతులు అడిగిందే తడవుగా డొంకరోడ్ల రూపురేఖలు మార్చిన ఘనత ఎమ్మెల్యే కందాలకే దక్కింది. మరో వైపు జిల్లాలో పేరుగాంచిన జీళ్ళచెర్వు వెంకటేశ్వరస్వామి దేవాలయానికి సొంతంగా యాభై లక్షలతో డబుల్ రోడ్డు నిర్మాణం, సెంట్రల్‌లైటింగ్ ఏర్పాటు చేయించారు.

## అభాగ్యులకు అండగా

రోడ్డు ప్రమాదంలో అవయవాలు కొల్పోయిన వారికి కృత్రిమ అవయవాలు అందించేలా ఎమ్మెల్యే ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇప్పటికే ఎంతో మంది బాధితులను ఈ అవయవాల ద్వారా ఆదుకోగలిగారు. మరోవైపు నియోజకవర్గంలో వితంతువులకు కుట్టు మిషన్‌లు అందించడం ద్వారా వారి జీవితాలలో వెలుగును నింపగలిగారు. కరోనా సమయంలో ప్రత్యేకంగా రోగనిరోదక శక్తి పెంచేందుకు రూ. **44**లక్షలతో హోమియోపతి మందులు అందించడం ద్వారా స్థానిక ప్రజల అభిమానాన్ని చూరగొన్నారు.

## కందాళకు 75 శాతం మార్కులు

నియోజక వర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి కష్ట సుఖాల్లో పాలు పంచుకోవడం ద్వారా ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి కి మంచి మార్కులే పడ్డాయి. ఎమ్మెలే నాలుగేళ్ళ పదవీ కాలంపై ప్రభాతవార్త స్థానిక ప్రజలను పలకరించగా **75**శాతం మంది సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రత్యర్థి పార్టీల వారు సైతం ఎమ్మెల్యే చేసే వ్యక్తిగత సాయాన్ని అభినందించడం కొసమెరుపు.

## పార్టీపై పట్టు

పాలేరు నియోజకవర్గంలో టీఆర్ఎస్ పటిష్టతపై ఆదిలో కొన్ని విమర్శలు ఉన్నప్పటికీ క్రమంగా ఎమ్మెల్యే కందాళ పార్టీపై కూడా పట్టు సాధించగలిగారు. గ్రూపుల మాట ఎలా ఉన్నా మిగిలిన పార్టీలకు ధీటుగా కేడర్‌ను పటిష్ట పరుచుకోవడంలో సఫలీకృతులైనారు. ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్‌తో ఉన్న సన్నిహిత సంబంధాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా నియోజకవర్గంలో మరో పవర్‌పాయింట్ లేకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. మునుగోడు నియోజకవర్గంలో తనకున్న సంబంధాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా కందాళ అధిష్టానం ముందు అభినందలను సైతం అందుకున్నారు.

## పాలేరు @ప్రగతి

పీఎంజీఎస్‌వై ద్వారా రూ.**13**కోట్లతో కోనాయిగూడెం నుండి నాచేపల్లి వరకూ బీటీ రోడ్డు నిర్మాణం, తొమ్మిది కోట్లతో చౌటపల్లి నుండి జూపేట వరకూ బీటీ రోడ్డు నిర్మాణం. సీఆర్ఆర్ గ్రాంట్ ద్వారా రూ. **2**కోట్లతో కట్టుక కాసారం నుండి తక్కెళ్ళపాడు వరకూ బీటీ రోడ్డు నిర్మాణం . అప్పల నర్సింహాపురం నుండి వల్లభి వరకు, అప్పల నర్సింహాపురం నుండి వంగర వరకు కొత్తూరు నుండి నాచేపల్లి వరకు, నేలకొండపల్లి నుండి ముజ్జుగూడెం వరకు రూ. **3.5**కోట్లతో రోడ్ల మరమ్మత్తులు.రూ. **60**లక్షలతో అమ్మగూడెం గ్రామంలో ఎన్ఎస్పీ కెనాల్‌పై బ్రిడ్జీ నిర్మాణం, **30** కోట్లతో ఎన్ఆర్ఈజీఎస్ సీసీ రోడ్లు నిర్మాణం, సీఎస్ఆర్ ఫండ్ నుండి రూ. **5**కోట్లతో సీసీ రోడ్డు నిర్మాణం, రూ. **1.5**కోట్లతో కూసుమంచిలో **3** బీటీ రోడ్ల మరమ్మత్తులు, రూ **1.71**కోట్లతో తిరుమలాయపాలెంలో బీటీ రోడ్ల మరమ్మత్తులు. **23**కోట్లతో దానవాయిగూడెం నుండి జన్‌బాద్ తండా వరకూ రోడ్ల నిర్మాణం, రూ.**5**కోట్లతో గొల్లగూడెం గ్రామంలో ఎన్ఎస్పీ కెనాల్‌పై బ్రిడ్జీ నిర్మాణం.రూ.**26.7**కోట్లతో సుద్దవాగు తండా రాజుపేట, బుద్దారం, తనగంపాడు, పైనంపల్లి, తీర్థాలలో చెక్‌డ్యాంల నిర్మాణాలు చేపట్టారు.

# మోడీ గో బ్యాక్.. గోబ్యాక్

**-సిపిఎం,సిపిఐ ఆధ్వర్యంలో మోడీ దిష్టిబొమ్మ దగ్ధం**

**-సిపిఎం,సిపిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శులు నున్నా నాగేశ్వరరావు, పోటు ప్రసాద్**




*ప్రభాతవార్త, నవంబర్ 12 ఖమ్మం:*
విభజన చట్టాన్ని తుంగలో తొక్కి తెలంగాణకు అన్యాయం చేయడంతో పాటు కార్పొరేట్ సెక్టార్లకు దేశ సంపదను దోచిపెడుతున్న ప్రధాని మోడీకి తెలంగాణ రాష్ట్రంలో పర్యటించే హక్కు లేదని, తక్షణమే తన పర్యటనను రద్దు చేసుకొని వెనక్కి వెళ్ళాలని సిపిఎం,సిపిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శులు నున్నా నాగేశ్వరరావు, పోటు ప్రసాద్‌లు డిమాండ్ చేశారు. శనివారం ప్రధాని మోడీ పర్యటనను వ్యతిరేకిసిఉ్త సిపిఎం,సిపిఐ పార్టీల ఆధ్వర్యంలో ఖమ్మం పాత బస్టాండ్ సెంటర్ వద్ద మోడీ దిష్టిబొమ్మ దగ్ధం, ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విభజన చట్టంలోని బయ్యారం ఉక్కు పరిశ్రమ, ఖాజీపేట రైల్వే ఫ్యాక్టరీ, గిరిజన యూనివర్శిటీ ఏర్పాటుపై నిర్లక్ష్యం చేస్తూ తెలంగాణ పట్ల వివక్ష చూపుతున్నారని మండిపడ్డారు. పేద ప్రజల కార్మి, కర్షకుల నినాదమే మోడీ గోబ్యాక్ అని వారు అన్నారు. మోడీ పర్యటన సందర్భంగా పోలీసులు సిపిఎం, సిపిఐ జిల్ల నాయకులతో పాటు జిల్లా ప్రజా సంఘాల నాయకులను కూడా అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు నున్నా నాగేశ్వరరావు, పోటు ప్రసాద్‌లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు యర్రా శ్రీకాంత్, మాచర్ల భారతి, వై.విక్రం, యర్రా శ్రీనివాసరావు, బజ్జూర్, భూక్యా శ్రీనివాస్, ఎస్‌కె మీరా, 19వ డివిజన్ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ, గాదె లక్ష్మినారాయణ, పగడాల మల్లేష్, మేకల శ్రీనివాసరావు, తాటి నిర్మల, నానబాల రామకృష్ణ, ఇటికాల రామకృష్ణ పాల్గొన్నారు.




## తాటికొండకు వడ్డెబోయిన సత్కారం

*కార్పొరేషన్,నవంబర్ 12 ప్రభాతవార్త:*



వాస్తురత్న, వాస్తు విభూషణ్ ఖమ్మం నగరంలోని రిక్కాబజార్‌కు చెందిన తాటికొండ నాగేశ్వరరావును మాజీ కార్పొరేటర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వడ్డెబోయిన నరసింహారావు సత్కరించారు. 25వ డివిజన్ అయిన తాటికొండ నాగేశ్వరరావు వివిధ రాష్ట్రాలలో అనేక బిరుదులు పొందిన నేపథ్యంలో డివిజన్‌లోని అద్దంకి వారి వీధిలో శనివారం ఆత్మీయ సన్మానాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వడ్డెబో యిన నరసింహారావు మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రంలోని హోచూరులో జరిగిన ఇంటర్‌నేషనల్ అవార్డు ఉత్సవాల్లో నాగేశ్వరరావు ప్రతిభను గుర్తించి డాక్టరేట్ ప్రధానం చేశారన్నారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు- సంధ్య దంపతులను పూలమాలలతో శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. మాజీ కౌన్సిలర్ వడ్డెబోయిన ఇందిర లక్ష్మి, లయోలా లక్ష్మి, నాగభూ షణం, మల్సూర్, దాసరి పూర్ణ, డాక్టర్ పివి కృష్ణ, పసుమర్తి నాగేశ్వరరావు, శ్రీను, గిరి, చంద్రశేఖర్, వెంకన్న, పాల్గొన్నారు.

## పీడీఎస్‌యూ మహాసభలను జయప్రదం చేయండి

*విద్యావిభాగం ఖమ్మం, నవంబర్ 12 ప్రభాతవార్త:*



విద్యా రంగ సమస్యలపై పోరాడు తున్న పీడీఎస్‌యు విద్యార్థులను చైతన్యం చేస్తూ రాజకీయ, ఆర్థిక, సామాభి కాభివృద్ధికై పీడీఎస్‌యు ఖమ్మం జిల్లా 22వ మహాసభలను ఈ నెల 23న వైరా నియోజకవర్గంలో నిర్వహిస్తున్నట్లు పీడీఎస్‌యు ఖమ్మం జిల్లా కార్యదర్శి వి. వెంకటేష్ అన్నారు. ఖమ్మం నగరంలోని రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన ముఖ్యుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యను సరుకుగా మార్చి పేదోడికి అందనివ్వకుండా చేస్తోందని మండిపడ్డారు. ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్వీర్యం చేసి కార్పొరేట్ విద్యా సంస్థలు ఫీజులు దండుకునే దిశగా పావులు కదుపుతుం దన్నారు. గురుకుల పాఠశాల, జూనియర్, డిగ్రీ, యూనివర్శిటీ ఒక్కొక్కటిగా నిధుల కేటాయింపులు నిలిపివేసి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థు లను విద్యకు దూరం చేసే కుట్రలు తిప్పికొట్టడం కోసం విద్యార్థు లను పోరాటాలకు సన్నద్ధం చేయడానికి, వారికి రాజకీయ, సామాజిక, ఆర్థిక అంశాలపై తర్ఫీదు నివ్వడానికి రాష్ట్ర స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను ఎంపిక చేసిన డెలిగెట్స్‌తో నిర్వహిస్తున్నామని వారు పేర్కొన్నారు. పీడీఎస్‌యు జిల్లా నాయకులు లక్ష్మణ్, నగర నాయకులు సతీష్, కరుణ్, రాజేష్, పృద్వీ, గణేష్, శివ, మల్సూర్ పాల్గొన్నారు.

## కెజిబివి ఎదుట నిరసన ప్రదర్శన

*విద్యావిభాగం ఖమ్మం,నవంబర్ 12 ప్రభాతవార్త:*
కాంట్రాక్ట్ వ్యవస్థను రద్దు చేసి, రెగ్యూలర్ ఉపాధ్యాయులూ బోధన సిబ్బందిని గుర్తించానలి, బోధనేతర సిబ్బందిని రెగ్యూలర్ ఉద్యోగులుగా గుర్తించాలని, గురుకుల ఉపాధ్యాయుల మాధిరిగా పనిచేస్తున్న గురుకుల ఉపాధ్యాయులతో సమానంగా వేతనాలు చెల్లించాలని, మెస్ చార్జీలు పెంచాలని, రెగ్యూలర్ ఉపాధ్యాయులతో సమానంగా సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 5,16 తేదీలలో రాష్ట్రంలోని అన్ని కేజీబీవీల ఎదుట నిరసన ప్రదర్శన చేపట్టనున్నట్లు తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పి. నాగిరెడ్డి తెలిపారు. స్థానిక టీపీటీఎఫ్ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు వి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. ప్రధాన కార్యదర్శి యస్.విజయ్ నివేదికను ప్రవేశపెట్టగా చర్చించి ఆమోదించారు. రాష్ట్ర కౌన్సిలర్ నర్సింహారావు, ముత్తయ్య, వెంకటేశ్వర్లు పద్మ, జిల్లా నాయకులు సంధ్యారాణి, పాల్గొన్నారు.

## హెచ్‌ఆర్‌సిసిఐ జిల్లా డిజబుల్ చైర్మన్‌కు సన్మానం

*కార్పొరేషన్,నవంబర్ 12 ప్రభాతవార్త:*
హెచ్‌ఆర్‌సిసిఐ జిల్లా డిజబుల్ చైర్మన్‌గా ఎన్నికైన కొరవి దయానంద్‌ను ఖమ్మం జిల్లా మానవ హక్కుల పరిరక్షణ సంస్థ కార్యాలయంలో శనివారం జిల్లా కమిటీ సభ్యులు, ఖమ్మం జిల్లా చైర్మన్ రొడ్డ శివయ్య, వైస్ చైర్మన్ గారె యాకుబ్ స్వామి, జిల్లా సెక్రటరీ పుచ్చకాయల దేవేందర్, వర్కింగ్ కమిటీ చైర్మన్ బద్దె యోగానంద, వర్కింగ్ కమిటీ సెక్రటరీ ఏపూరి రంజిత్, పట్టణ అధ్యక్షులు కొరివి భాస్కర్, పట్టణ సెక్రటరీ గణేష్‌లు శాలువా కప్పి సన్మానించారు. దయానంద్ మాట్లాడుతూ వికలాంగుల హక్కుల పరిరక్షణ కు నాపై పెట్టిన బాధ్యతను తూచా తప్పకుండా నిర్వహిస్తానని అన్నారు.

## మంత్రి పువ్వాడను కలిసిన వర్తక సంఘం నూతన పాలకవర్గం

*కార్పొరేషన్,నవంబర్ 12 ప్రభాతవార్త:*



ఖమ్మం వర్తక సంఘం నూతన పాలకవర్గం శనివారం రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌ను గౌరవ అధ్యక్షులు మేళ్ళచెరువు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు చిన్ని కృష్ణారావు, కార్యదర్శి మెంతుల శ్రీశైలం, ఉపాధ్యక్షులు సోమ నరేష్, సహాయ కార్యదర్శి మన్నెం కృష్ణయ్య, కోశాధికారి తల్లాడ రమేష్, ఈసీ సభ్యులు సుందర్‌రావు, పాయల నాగేశ్వరరావు, వేణుగోపాల్‌రావు, ఎన్.శేషగిరిరావు, విడాల శ్రీనివాసరావు, మిర్చి శాఖ అధ్యక్షుడు మాటేటి నాగేశ్వరరావులను మంత్రి అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

## నగరంలో దాడులను నిరసిస్తూ ర్యాలీ

**-మంత్రి గంగుల, ఎంపీ వద్దిరాజుకు సంఘీభావం**

*స్తంభాద్రి,నవంబర్ 12 ప్రభాతవార్త:*
రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రి గంగుల కమలాకర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర వ్యాపారాలపై ఈడీ, ఐటీ దాడులను నిరసిస్తూ శుక్రవారం ఖమ్మం నగరంలో బీసీ సంఘాల ఆధ్వర్యంలో సంఘీభావం తెలిపి ర్యాలీ నిర్వహించారు. కొత్త బస్టాండ్ నుంచి బుర్హాన్‌పురం రవిచంద్ర నివాసం వరకు ర్యాలీ కొనసాగింది. ఈడీ దాడులు ఉపసంహరించుకోవాలని, బీసీల ఐక్యత వర్ధిల్లాలని కమలాకర్, రవిచంద్ర ఆస్తులపై ఒక పథకం ప్రకారం దాడులు చేయటాన్ని తీవ్రంగా ఖండించారు. రాబోవు రోజుల్లో ఇలాంటి సంఘటనలు పునరావృతమైతే బీసీలు ప్రతిఘటిస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జమ్మిశెట్టి నిరంజన్, మొగిలి నరేష్, గోపి నాయుడు, మేడిశెట్టి వెంకటకృష్ణారావు, నాయని వెంకటేశ్వర్లు, నాదని గోపాలరావు, వనం అజయ్, ఆకుల సురేష్, అక్కలపల్లి ఉపేందర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# హార్వెస్ట్‌లో బాలల దినోత్సవ వేడుకలు



*విద్యావిభాగం ఖమ్మం, నవంబర్ 12 ప్రభాతవార్త:*
నవంబర్ 14వ తేదీన బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం పాఠశాల ఆవరణలో యుకెజి, ఎల్‌కెజి, 1వ, 2వ తరగతి విద్యార్థినీ, విద్యార్థులకు వారి తల్లిదండ్రులతో కలిసి ఫ్యాషన్, ర్యాంప్ వాక్ పోటీలను, 3,4,5 తరగతుల విద్యార్థినీ, విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు వన్ మినిట్ గేమ్‌లను నిర్వహించడం జరిగింది. విద్యార్థినీ, విద్యార్థులు వారి తల్లిదండ్రులతో ఎంతో ఉత్సాహంగా ఈ వేడుకలలో పాల్గొన్నారు. ప్రత్యేకంగా పాఠశాల మైదానంలో ఏర్పాటు చేసిన స్టేజీ మీద పేరెంట్ అండ్ చైల్డ్ ఒకే విధమైన వస్త్రధారణతో ప్యాషన్‌షోలో పాల్గొనడం జరిగింది. అనంతరం తల్లిదండ్రులు ఈ ప్రదర్శన గురించి మాట్లాడుతూ ఇక్కడ ఒక ప్రత్యేక వాతావరణంలో జరుగుతున్న ఈ పోటీలను చూసి ఎంతో సంతోషంగా ఉందని, బాలల దినోత్సవం సందర్భంగా మ పిల్లలతో కలిసి ఆటపాటలలో పాల్గొనడం తకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. కరస్పాండెంట్ రవిమారత్, ప్రిన్సిపాల్ పార్వతిరెడ్డిలు మాట్లాడుతూ ఏ పని అయినా ఒకే విధంగా చేయడం, చేయించడం వల్ల ఆ పనిలో నిరాసక్తత ఏర్పడుతుందని, కేవలం తరగతి గదులలో బోధన కొంత వరకే నేర్చుకొనే అవకాశం ఉంటుందని, ప్రతిరోజు ఆరు బయట చక్కటి వాతావరణంలో వివిధ రకాల ఆటలు, ఎక్సీడ్ ప్రోగ్రామ్స్ నిర్వహిస్తూ విద్యార్థులలో చైతన్యానిన, ఆసక్తిని పెంపొందించే విధంగా రోజువారి కార్యక్రమాలతో ముందుకు పోవడం జరుగుతోందని, దానిలో భాగంగా ఈ రోజు ఇటువంటి కార్యక్రమాలలో వారి తల్లిదండ్రులను భాగాస్వామ్యం చేయడం జరిగిందని, పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరుపేరున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ పోటీలలో పాల్గొని విజేతలైన విద్యార్థిని, విద్యార్థులు వారి తల్లిదండ్రులకు పాఠశాల కరస్పాండెంట్ రవిమార్, ప్రిన్సిపాల్ పార్వతిరెడ్డిలు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ హెచ్‌ఎం అరుణదీప్తి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# ప్రధాని మోదీ గోబ్యాక్

## మణుగూరు ఏరియాలో టీబీజీకేఎస్ నల్లజెండాలతో నిరసన

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్12:*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం(టీబీజీకేఎస్) ఆధ్వర్యంలో శనివారం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రామగుండం ఏరియాలో పర్యటనను నిరసిస్తూ నల్ల జెండాలతో నిరసన తెలిపారు. మోదీ గోబ్యాక్... ప్రధానీ గో బ్యాక్ అంటూ టీబీజీకేఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున నినదించారు. అనంతరం ఏరియా బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు మాట్లాడుతూ రామగుండం పర్యటనకు వస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి వ్యతిరేకంగా



టీబీజీకేఎస్ సెంట్రల్ కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా మణుగూరు ఏరియాలోని పీకేఓసీ-2 వద్ద నల్ల జెండాలతో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. సింగరేణి కార్మికులపై ప్రధాన మంత్రికి ప్రేమ ఉంటే సింగరేణి బొగ్గు బ్లాకుల వేలం వేయమని, కార్మికుల ఆదాయం పన్ను రద్దు చేస్తామని, రిటైర్డు కార్మికులలో పెన్షన్లలో పురోగతి తీసుకువస్తామని, 11వ వేతన ఒప్పందం ప్రకారం వేతనాల పెంపుకు కృషి చేస్తామని హామీ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్య మంత్రి కేసీఆర్ సింగరేణి కార్మికుల సంక్షేమానికి, సంస్థ అభివృద్ధికి అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టి అమలుకు చర్యలు తీసుకున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం మాత్రం పట్టించుకోకుండా కార్మికులపై వివక్ష చూపుతుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ రవూఫ్, డి.వీరభద్రయ్య, బానోతు కృష్ణ, కాపా శివాజీ, వర్మ, సీహెచ్‌వీ రెడ్డి, సీహెచ్ అశోక్, నాగెల్లి వెంకటేశ్వర్లు, రామారావు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవిజ్ఞాన్ విద్యార్థినికి అభినందనలు

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్12:*



మణుగూరు మండలం గుట్టమల్లారంలో గల శ్రీవిజ్ఞాన్ స్కూల్ విద్యార్థినీ ఎండీ సమీరాకు ఐఐటీలో సీటు సాధించింది. ఈ సందర్భంగా స్కూల్ యాజమాన్యం శనివారం సమీరాకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో అభినందించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ సాంబశివరెడ్డి మాట్లాడుతూ తమ స్కూల్‌లో పదవ తరగతిలో 10/10 జీపీఏ సాధించిన సమీరా నాల్ లోకల్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని శ్రీకాకుళంలో ఐఐటీలో అడిష్మన్ పొందినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ సాంబశివరెడ్డి, డైరెక్టర్ సురేష్, ఇంచార్జి దుర్గాదేవి, రవి, శ్రీరాములు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ప్రైవేటు సెక్యూరిటీ గార్డులు ఆర్థిక సహాయం

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్12:*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలోని ప్రైవేటు సెక్యూరిటీ గార్డులు తమతోటి పని చేస్తున్న సెక్యూరిటీ గార్డు బాలకృష్ణ తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందడంతో రూ.14వేలు ఆర్థిక సహాయం అందజేశారు. మణుగూరు ఏరియా సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ షబ్బీరుద్దిన్ చేతుల మీదుగా శనివారం మృతుడి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.వెంకటేశ్వర్లు, రామఅవతార్, సుధాకర్, నర్సింహారావు, శ్రీనివాసరావు, ప్రభాకర్, ఖాసీం, రాజనర్సు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌సీడీ కిట్లు పంపిణీ

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్12:*

మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల బాపనకుంట, విట్టల్‌రావునగర్ గ్రామాల్లో శనివారం ఎన్‌సీడీ కిట్లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి నెల 30 సంవత్సరాలు పైబడిన వారు షుగర్, బీపీ పరీక్షలు నిర్వహించుకొని అవసరమైన వారు ఉప కేంద్రాల వద్ద మందులు తీసుకోవాలని సూచించారు. అనంతరం జాతీయ వ్యాధి నిరోధక టీకా కార్యక్రమంలో భాగంగా పిల్లలు, గర్భిణీ స్త్రీలకు టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ దయామణి, రాంప్రసాద్, రమాదేవి, పద్మ, అంగన్‌వాడీ టీచర్ మల్లేశ్వరీ తదితరులు పాల్గొన్నారు.



## అక్రమ అరెస్టులకు ఖండన

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్12:*



గోదావరిఖనిలో 11వ ఇంక్లైన్ వద్ద ఫిట్ సమావేశంలో పాల్గొన్న భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) గౌరవ అధ్యక్షులు కూనమనేని సాంబశివరావు, ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్యల తోపాటు ఏఐటీయూసీ నాయకులను అరెస్టు చేయడాన్ని మణుగూరు ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి కమిటీ కార్యదర్శి వై.రాంగోపాల్ శనివారం తీవ్రంగా ఖండించారు. అప్రజాస్వామికంగా అరెస్టులు చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## డ్రైవర్లకు స్కిల్డ్ వేతనాల సర్క్యులర్‌ను విడుదల చేయాలి

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్12:*



సింగరేణిలో పని చేస్తున్న కన్వీనీయన్స్ వాహన డ్రైవర్లకు స్కిల్డ్ వేతనాలు చెల్లించే విధంగా సర్క్యులర్‌ను వెంటనే విడుదల చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు అశోక్ సింగరేణి యాజమాన్యాన్ని కోరారు. శనివారం ఓసీ-2 వద్ద జరిగిన డ్రైవర్ల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. విజయ్, రాంబాబు, శ్రీను, రవీందర్, ప్రకాష్, వెంకన్న, రాజేష్, విష్ణు, నరేష్, రవి, నాగరాజు, జాన్‌పాషా పాల్గొన్నారు.

## హైకోర్టు న్యాయమూర్తికి ఘనసన్మానం

*అశ్వాపురం,నవంబర్12,ప్రభాతవార్త.*



భద్రాచలంలోని రామాలయం రోడ్డులోవున్న పద్మశాలి భవన్‌లో శనివారం జరిగిన ఒక కార్యక్రమంలో భద్రాచలం వాస్తవ్యులు హైకోర్టు న్యాయమూర్తి భీమపాక నగేష్‌ను మండలానికిచెందిన శ్రీ శివకామేశ్వరి గ్రూప్స్ అధినేతలు దోసపాటి పిచ్చేశ్వరరావు,రాము ఘనంగా సన్మానించారు. తొలుత న్యాయమూర్తిని పూలమాలలు,శాలువాలతో సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన ప్రాంతానికిచెందిన వ్యక్తి ఎన్నో ఉన్నత పదవులు అలంకరించి,హైకోర్టు న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించడం సంతోషించదగ్గ విషయమని, ఆయన ఇంకా మరెన్నో ఉన్నత పదవులు అలంకరించాలని ఆశాభావం వ్యక్తంచేశారు. ప్రముఖులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌లను సద్వినియోగం చేసుకోవాలి

### మణుగూరు కోర్టు మెజిస్ట్రేట్ ఎం.వెంకటేశ్వర్లు

### లోక్ అదాలత్‌లో 285 కేసులు పరిష్కారం

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్12:*



క్షణిక ఆవేశంలో కేసుల్లో ఇరుక్కొని కోర్టుల చుట్టూ తిరుగుతూ బాధపడుతున్న కక్షిదారులు లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకుని ప్రశాంతమైన జీవితాన్ని పొందాలని మణుగూరు ప్రథమ శ్రేణి జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ఎం.వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శనివారం మణుగూరు కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీసులు నమోదు చేసిన కేసుల్లోని రాజీపడదగిన కేసుల కక్షిదారులు స్నేహపూర్వక వాతావరణంలో సమస్య పరిష్కరించుకుని ఆర్థిక వృధా, సమయం వృధా కాకుండా చూసుకోవాలన్నారు. లోక్ అదాలత్‌లో ఇచ్చిన ఆర్డర్‌పై అప్పీలు ఉండవని, సుప్రీం కోర్టుకు వెళ్లిన లోక్ అదాలత్‌లో రాజీద్వారా కుదుర్చుకున్నట్లుగా ఇచ్చిన ఆర్డర్‌ను పునరుద్ధరించడం జరగదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోషియేషన్ అధ్యక్షులు కుర్మ విజయరావు, న్యాయవాదులు బొమ్మ రామకోటయ్య, కందిమళ్ల నర్సింహారావు, భాస్కర్, వాసవి, సరస్వతి, సంధ్య, రాంమ్మోహన్‌రావు, అశోక్, నగేష్‌కుమార్, రవి, శ్రీనివాసరావు, మధు, బెంచి క్లర్కు రేఖ, కోర్టు కానిస్టేబుల్ కోటి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

**-లోక్ అదాలత్‌లో 285 కేసులు పరిష్కారం**

మణుగూరు ప్రథమ శ్రేణి జ్యుడిషియల్ కోర్టు ఆవరణలో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో 285 కేసులు పరిష్కారం అయ్యాయి. వీటిలో కొన్ని కేసుల్లోని ముద్దాయిలు నేరం అంగీకరించడంతో కోర్టు వారికి జరిమాన విధించింది. మొత్తంగా రూ.3.33 లక్షలు జరిమాన నేరం అంగీకరించి ముద్దాయిలకు లోక్ అదాలత్ కోర్టు విధించింది. మణుగూరు పోలీసు స్టేషన్ పరిధిలో 123, అశ్వాపురం పరిధిలో 105, ఏడూళ్ల బయ్యారం పరిధిలో 39, కరకగూడెం పరిధిలో 06, మనోవర్తి కేసులు 04, గృహ హింస కేసులు 06, చెక్‌బౌన్స్ కేసు 01, ఎక్సైజ్ కేసు 01 చొప్పున మొత్తంగా 285 కేసులు పరిష్కారం అయ్యాయి.

## ప్రజలు డయల్ 100 పట్ల అవగాహన కలిగివుండాలి

*అశ్వాపురం,నవంబర్12,ప్రభాతవార్త.*

అత్యవసర సర్వీస్ డయల్100పట్ల ప్రజలు అవగాహన కలిగివుండాలని ఎస్సై సముద్రాల జితేందర్ అన్నారు.శనివారం ఆయన మొండికుంటలో డయల్ 100పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు.మీ ప్రాంతంలో అవాంఛనీయ సంఘటనలు జరిగినపుడు,ఆకతాయిలు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా,గుర్తు తెలియని వ్యక్తులు సంచరించినా తెలియజే యడానికి డయల్100 ఎల్లవేళలా అందుబాటులో వుంటుందని తెలిపారు.

# అయ్యప్ప దీక్ష ఎంతో మహిమాన్వితమైనది



**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:**
శబరిగిరిలో వెలసిని అయ్యప్ప ఎంతో మహిమాన్వితుడని అయ్యప్ప దీక్షను చేపట్టేవారు ఎంతో నిష్టనియమాలతో ఉండాలని శ్రీ విజయ విఘ్నేశ్వర ఆలయం అర్చకులు వేదాంతం శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని శ్రీ విజయ విఘ్నేశ్వర ఆలయంలో అయ్యప్ప మాలధారణలు జరిగాయి. ఈ సందర్భంగా ఆలయంలో అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు చేసి మాలలు వేశారు. ఈ సందర్భంగా గురుస్వాములు మాలధారణలు చేశారు. అనంతరం ప్రత్యేక పూజాకార్యక్రమాలను నిర్వహించి గురుస్వాములు కోటేశ్వర్‌రావు, ఏటూజడ్ శ్రీను, సదానందం తదితరులు అయ్యప్ప స్వామి దీక్షా విధానాన్ని సవివరంగా అయ్యప్పలకు వివరించారు. నిత్యం అయ్యప్ప నామన్ని స్మరిస్తూ దీక్షను సంపూర్ణం చేసుకోవాలని ఫలితంగా అయ్యప్పస్వామి కృపకు పాత్రులు కావాలని ఆకాంక్షించారు. దీక్షా సమయంలో ఎటువంటి తప్పులను చేయకూడదని నిత్యం స్వామివారిని స్మరించుకుంటూ దీక్షాకాలాన్ని సంపూర్ణం చేసుకోవాలని తెలిపారు. అనంతరం స్వామి వారి భక్తి పాటలతో ఆ ప్రాంతమంతా ఆధ్యాత్మికతను సంతరించుకుంది.

# లోక్ అదాలత్ తీర్పులు సుప్రీంకోర్టు తీర్పుతో సమానం : న్యాయమూర్తి

**ఇల్లెందు, ప్రభాతవార్త :**
లోక్ అదాలత్‌లో తీర్పులు సుప్రీంకోర్టు తీర్పుతో సమానమని ఇల్లెందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి జనమంచి ముఖేష్ తెలిపారు. శనివారం ఇల్లెందు కోర్టులో లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక స్తోమత లేని కక్షిదారులకు కోర్టు న్యాయవాదిని ఏర్పాటు చేస్తుందన్నారు. కేసు ముగిసే వరకు కోర్టు ఏర్పాటు చేసిన న్యాయవాదినే వాదనలను వినిపిస్తారని తెలిపారు. కక్షిదారులు ఎవరైనా ఆర్థిక స్తోమత లేని వారు కోర్టును నేరుగా కానీ, పోస్టు కార్డు ఉత్తరం ద్వారా కాని న్యాయ సేవా సంస్థని ఆశ్రయించవచ్చని తెలిపారు. లోక్ అదాలత్ కార్యక్రమంలో మాట్లాడుతూ



రాజీమార్గమే రాజమార్గమని తెలిపారు. లోక్ అదాల్‌లో రాజీ పడదగిన కేసులు రాజీ పడినట్లయితే ఇరువురి పార్టీలకి సమాన న్యాయం జరుగుతుందని తెలిపారు. ఎంతో సమయం, వ్యం వృదా కాకుండా ఉంటుందని ఒకసారి కేసు లోక్ అదాలత్ రాజీ పడినట్లయితే పై కోర్టులో అప్పీలు చేసుకునే అవకాశం కూడా ఉండదని తెలపారు. మొత్తం కేసులు 270 రాగా ప్రినిస్సల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో 43, మనోవర్తి కేసు ఒకటి, గృహహింస చట్టం కేసు ఒకటి, ఎన్‌యాక్టు కేసులు రెండు, ఎస్‌టీసీ కేసు ఒకటి, బీఎస్ఎన్ఎల్ కేసులు 48, మండల లీగల్ సర్వీస్ కేసులు 6, పెట్టీ కేసులు 142 ఉన్నాయి. అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో క్రిమినల్ కేసులు ఏడు, పరిష్కరించినట్లు వెళ్లడించారు. లోక్ అదాల్ సభ్యులుగా ఎన్. చెన్నకేశవరావు, పి. జయప్రకాష్ వ్యవహరించారు. కార్యక్రమంలో ఏపీపీ రచిత, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ టి. మహేశ్వరరావు, సీనియర్ న్యాయవాదులు దంతాల ఆనంద్, పప్పుల గోపినాథ్, తుమ్మలపల్లి ప్రభాకర్, బి. రవికుమార్‌నాయక్, కె. ఉమామహేశ్వరరావు, కీర్తికార్తిక్, కోర్టు సిబ్బంది మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి, ఎంపీ

**ఇల్లెందు, ప్రభాతవార్త :**
ఇల్లెందు ఎమ్మెల్యే దంపతులు బానోత్ హరిప్రియ, హరిసింగ్‌నాయకులకు రాష్ట్ర గిరిజన స్త్రీ శిశు సంక్షేమ శాఖా మంత్రి సత్యవతి రాథోడ్, పార్లమెంటు సభ్యురాలు మాలోత్ కవిత లు శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి ఎమ్మెల్యే దంపతులు చిన్నారి రుద్ర భారతి ప్రియకు జన్మనిచ్చిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. పాప ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆశ్వీరదించారు. స్వీట్లు, ఫలాలను అందించారు.





కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్, మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, వైస్ చైర్మన్ సయ్యద్ జానీపాషా, రైతుబంధు సభ్యులు పులిగండ్ల మాధవరావు, ఇతర ప్రజాప్రతినిదులు, టీఆర్ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## ఒప్పంద కార్మికులకు ఏరియర్స్ చెక్కుల పంపిణీ



**ఇల్లెందు, ప్రభాతవార్త :**
సింగరేణి ఇల్లెందు ఏరియాలో ఒప్పంద కార్మికులకు ఏరియర్స్ చెల్లింపు చెక్కులను ఏరియా జీఎం ఎం. షాలేమురాజు శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం సింగరేణిలో పని చేసిన సప్తై కర్మచారిలకు రోజు వారి వేతన పెరుగుదలకు సంబంధించి 19.01.2017 నుంచి 31.12.2020 వరకు పెరిగిన వేతనాలకు అనుగుణంగా వారికి రావాల్సిన ఏరియర్స్‌ని చెక్కుల రూపంలో అందజేశామన్నారు. కార్యక్రమంలో ఎల్ఈఓ ఎన్. శంకర్‌రావు మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న ఒప్పంద కార్మికులకు పెరిగిన వేతనాలను ఏరియర్స్‌తో సహా చెల్లించినందుకు జీఎంకు, యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, ఎస్సీ సివిల్ డాక్టర్ ఆదినారాయణ, సీనియర్ ఏవో సురేష్, ఎంటీ పర్సనల్ సాయిస్వరూప్‌లు పాల్గొన్నారు.

## జేకే-5 ఓసీని సందర్శించిన ఎస్‌వోటూజీఎం ఆపరేషన్



**ఇల్లెందు, ప్రభాతవార్త :**
సింగరేణి ఇల్లెందు ఏరియాలోని జేకే-5 ఓసీని ఎస్‌వోటూ జీఎం ఆపరేషన్ కె. వెంకటేశ్వర్లు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా కోల్ బెంచ్, ఓబీ పనుల గురించి, యంత్రాల గురించి అడిగి తెలుసుకున్నారు. జేకే-5 ఓసీ కాలపరిమితి, రాజువారి ఉత్పత్తి టార్గెట్‌పై తగు అంశాల గురించి అడిగి తెలుసుకుని, తగు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో ఏరియా ప్రాజెక్టు అధికారి బొల్లం వెంకటేశ్వర్లు, గని మేనేజర్ పి. పూర్ణచందర్, రక్షణాధికారి శివప్రసాద్, ప్రాజెక్టు ఇంజనీర్ చిన్నయ్య, జనరల్ షిఫ్ట్ అధికారి వి. కిషన్, మైన్ సర్వే అధికారి నాగేశ్వరరావు, ఏరియా క్వాలిటీ అధికారి యూసఫ్ పాల్గొన్నారు.




## చెత్తరహిత పురపాలకమే పాలకవర్గ లక్ష్యం



**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:**
చెత్తరహిత పురపాలకంగా ఇల్లెందును తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని ఇల్లెందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు అన్నారు. శనివారం పట్టణంలోని ప్రధాన రహదారులకు ఇరువైపులా ఉన్న చెత్తను పారిశుద్ధ్య కార్మికులతో తొలగించారు. అనంతరం పట్టణంలోని మార్కెట్, గోవింద్ సెంటర్‌లో గల కూరగాయల దుఖాణాదారులతోమాట్లాడారు. ఎట్టిపరిస్థితుల్లో చెత్తను బయటవేయవద్దని పేర్కొన్నారు. మార్కెట్ వ్యాపారులు సైతం కుల్లిన కూరగాయలను పురపాలక వాహనం వచ్చేంత వరకు డస్ట్‌బిన్‌లలోనే ఉంచాలని బయట పడేస్తే జరిమానాలు తప్పవన్నారు. ఇల్లెందు పురపాలకాన్ని చెత్తరహిత పురపాలకంగా తీర్చిదిద్దేదందుకు పురపాలక సిబ్బంది, అధికారులు ఎంతగానో కృషి చేస్తున్నారని వారికి ప్రజలు, వ్యాపారులు సైతం సహాయ సహకారాలను అందించాలన్నారు. కమిషనర్ అంకుశ్‌షావళి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇల్లెందు పురపాలకాన్ని జీరో వేస్టేజ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా విధులు నిర్వహిస్తున్నామని తెలిపారు.

## సిపిఐ నాయకులు ముందస్తు అరెస్టులు



**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:**
రాష్ట్రంలో మోదీ పర్యటన నిరసిస్తూ మోదీ గో బ్యాక్ అంటూ వాపపక్ష నాయకుల పిలపులో బాగంగా పోలీసులు నాయకులను ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా అరెస్టైన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, ఎన్డీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆవునూరి మధు మాట్లాడుతూ దేశాన్ని అతలాకుతలం చేస్తూ ప్రభుత్వరంగ సంస్థలను ప్రయివేటు పరం చేస్తూ, విద్యను కాశాయికరణం చేస్తున్న మోదీని రాష్ట్రంలోకి రానిచ్చేదిలేదని అన్నారు. వాపపక్షాల పిలపులో బాగంగా మోదీ పర్యనను తాము వ్యతిరేకిస్తున్నామన్నారు. మోదీ పర్యటనలో బాగంగా ముందస్తు అరెస్టులు చేయడం సరికాదని అరెస్టులతో నిరసనలు, ఉద్యమాలను ఆపలేరని అన్నారు. దేవం నుంచి భాజపాను తరిమికొట్టడమే లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు. అరెస్టైన వారిలో తుపాకుల నాగేశ్వర్‌రావు, బందం నాగయ్య, తోడేటి నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మున్సిపల్ ఉద్యోగి మృతి

**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:**
అనారోగ్యంతో ఇల్లెందు మున్సిపల్ ఉద్యోగి గుల్ల కోటి శనివారం మృతి చెందారు. ఆయన మృతికి తెలంగాణ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు మేకల శ్యాం సంతాపం వ్యక్తం చేసి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా శ్యాం మాట్లాడుతూ మృతుడు కోటి అసెంబ్లీ ఎన్నికల సమయంలో తెరాస గెలుకు విశేష కృషి చేశారన్నారు. పురపాలక ఎన్నికల సమయంలోనూ 6వ వార్డులో తెరాస అభ్యర్ధి గెలుపుకు ఎంతగానో కృషి చేశారన్నారు. అందరికీ శ్రేయోభిలాషిగా ఉంటూ అందరితో మంచితనంగా మెలిగే వ్యక్తిగా గుర్తింపు సాధించారన్నారు. కోటి కుటుంబాన్ని ప్రభుత్వం, పాలకవర్గం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.



## లారీ ఢీకొని మహిళ మృతి





<u>ఖమ్మం రూరల్,నవంబర్ 12 ప్రభాతవార్త:</u>
మండల పరిధిలోని తల్లంపాడు కిట్స్ కళాశాల వద్ద శనివారం ఉదయం జరిగిన ప్రమాదంలో లారీ ఢీకొని మహిళ మృతి చెందిన సంఘటన ఇది. పోలీసుల కథనం ప్రకారం సంగారెడ్డి జిల్లా, సదాశివపేట మండలం, సిద్ధాపూర్ గ్రామానికి చెందిన గొల్ల నందిత అక్కడికక్కడే మృతి చెందింది. హైదరాబాద్ నుండి భద్రాచలం వెళ్తుండగా తల్లంపాడు సమీపంలో ఎదురుగా వస్తున్న లారీ కారును ఢీకొనడంతో మరణించింది. మిగతా కారులో ఉన్న వారికి గాయాలు కావడంతో ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రేషన్ డీలర్ల అభ్యర్థులకు రాత పరీక్ష



<u>కామేపల్లి, నవంబర్ 12 ప్రభాతవార్త:</u>
కామేపల్లి మండలంలో రేషన్ డీలర్ల పోస్టుల కోసం ధరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు కామేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాత పరీక్ష నిర్వహించడం జరిగిదని తహాశీల్దార్ జి.కృష్ణ శనివారం తెలిపారు. 4షాపుల డీలర్ పోస్టుల కొరకు 43మంది అభ్యర్థులకు వ్రాత పరీక్ష నిర్వహించటం జరిగిందని తెలిపారు. మద్దులపల్లి షాప్ నెంబర్ 2223029-04, గోపాలపురం 2223030-15, బర్లగూడెం 2223031-05, జోగ్గూడెం 2223032-19లకు మొత్తం 43మంది అభ్యర్థులు ఈ పరీక్షలకు హాజరైన్నట్లు వెల్లడించారు. పరీక్షను నిబంధనలకు అనుగుణంగా పటిష్టంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహాశీల్దార్ టీ.రవీందర్, మండల రెవిన్యూ ఇన్స్‌పెక్టర్లు మౌనిక, ఆలీ తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా మందిరంలో పడిపూజ



<u>కామేపల్లి, నవంబర్ 12 ప్రభాతవార్త:</u>
కామేపల్లి సాయిబాబా ఆలయంలో మొండ్రు పుల్లయ్య గురుస్వామి ఆధ్వర్యంలో శనివారం వైభవంగా పడిపూజ నిర్వహించారు. అజ్మీర మహేందర్ గురుస్వామి వారి కుటుంబ సభ్యులు అయ్యప్ప స్వామి పడిపూజను సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించిన ఈ పడిపూజ లో తాళ్ళూరి జనార్దన్ గురుస్వామి, ఆరుద్ర బ్రహ్మం గురుస్వామి, సంకా సాంబశివరావు గురుస్వామి, బందర్ గురుస్వామి, అజ్మీర రమేష్ గురు స్వామి, గునిగంటి వెంకటేశ్వర్లు స్వామి , అజ్మీరా కస్నా, అనిల్‌కుమార్, బన్సీలాల్ పాల్గొన్నారు. చిన్నారుల జన్మదిన వేడుకలను కూడా ఘనంగా నిర్వహించారు. కేకు కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎంపిపి



<u>అశ్వారావుపేట రూరల్, నవంబర్ 12 ప్రభాతవార్త:</u>
అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాన్ని ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి శనివారం పరామర్శించారు. మేజర్ పంచాయతీ పరిధిలోని దొంతికుంటలో నివాశం ఉంటున్న మానుకొండ సూరమ్మ అనే వృద్ధురాలి పూరిళ్ళు విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో ప్రమాదవశాత్తు కాలిపోయింది. కాగా ఆర్ఐ పద్మావతితో కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎంపిపి ప్రమాదవివరాలను తెలుసుకున్నారు. అనంతరం బాధితురాలికి కూరగాయలు, సరుకులు పంపిణీ చేసి ప్రభుత్వం తరపున వారికి సహాయం చేస్తానని భరోసా కల్పించారు.

## మాలమహానాడు నియోజకవర్గ కన్వీనర్‌గా జక్కుల

<u>అశ్వారావుపేట అర్బన్, నవంబర్ 12 ప్రభాతవార్త:</u>
మాలమహానాడు అశ్వారావుపేట నియోజకవర్గ కన్వీనర్‌గా జక్కుల రాంబాబు నియమితులయ్యారు. శనివారం జరిగిన కార్యక్రమంకు హాజరైన మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ జక్కుల రాంబాబును నియోజకవర్గ కన్వీనర్‌గా నియమిస్తూ ప్రకటించారు.

## మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన పూజ



<u>అశ్వారావుపేట రూరల్, నవంబర్ 12 ప్రభాతవార్త:</u>
ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన ఇద్దరి యువకుల కుటుంబ సభ్యులను టిపిసిసి సభ్యురాలు వగ్గెల పూజ శనివారం పరామర్శించారు. మండలంలోని నారంవారిగూడెం గ్రామ పంచాయతీ మొద్దులగూడెం గ్రామానికి చెందిన కుంజా వెంకటేష్, కోర్స శేఖర్‌లు ఇటీవల అచ్యుతాపురం క్రాస్‌రోడ్డు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించారు. కాగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన వగ్గెల పూజ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.

## కూనంనేని అక్రమ అరెస్టుకు నిరసన




<u>కల్లూరు, నవంబర్ 12, ప్రభాతవార్త</u>
ప్రధాని నరేంద్ర మోడి రామగుండం పర్యటనను, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అక్రమఅరెస్టును నిరసిస్తూ సిపిఐ, ఏఐటీయూసి ఆధ్వర్యంలో శనివారం రహదారిపై నిరసన ర్యాలి చేపట్టారు. ఏఐటీయూసి జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడి హామిలు ఇవ్వడమే తప్పా అమలు లేని, మోడి ప్రభుత్వ తీరును సామాజిక కార్యకర్తలు తప్పు పడుతున్నారన్నారు. దేశంలో ప్రభుత్వరంగ సంస్థలన్నింటిని బడా పెట్టుబడీదారులకు తాకట్టు పెడుతున్నారని, ప్రభుత్వ రంగ సంస్థల వ్యతిరేకి, కార్మిక, కర్షక వ్యతిరేకి నరేంద్ర మోడి అని అన్నారు. పెట్టుబడీదారుల ముద్దుబిడ్డ నరేంద్రమోడి గో బ్యాక్ అంటూ నినదించారు. ఈ కార్యక్రమంలో దామాల దయాకర్‌రావు, కొత్తపల్లి వెంకట నారాయణ, దర్జీల సంఘం నాయకులు హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## పోడు భూమి ప్రతి అంగుళాన్ని సర్వే చేయాల్సిందే

<u>కామేపల్లి, నవంబర్ 12 ప్రభాతవార్త:</u>
పోడు భూమి ప్రతి అంగుళంను అధికారులు సర్వే చేయాల్సిందేనని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి దుగ్గి కృష్ణ డిమాండ్ చేశారు.క జాస్తిపల్లి ,మద్దులపల్లి రెవిన్యూ ప్రాంత సర్వే భూములను శనివారం పరిశీలించారు. సాగుదారుల సమస్యలను అడిగితెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ అనేక దశాబ్ధలుగా సాగు చేస్తున్న పోడు భూములకి పట్టాలు ఇవ్వకుండా ఫారెస్ట్ అధికారులు రైతులను ఇబ్బంది పెడుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం సాగులో ఉన్న ప్రతి అంగుళం సాగుదారుడుకి హక్కు కల్పిస్తామని సర్వే బృందాలు ఏర్పాటు చేసి సర్వేకు ఆదేశించగా ఫారెస్ట్ అధికారులు సాగులో ఉన్న భూములు కూడా సర్వే చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. మైదాన ప్రాంతంలో పంటల కంటే మెరుగైన పంటలు పత్తి, మిర్చి, వరి పంటల సాగౌతున్నాయని ,అధిక దిగుబడి వచ్చే అవకాశం ఉందని ప్రభుత్వం చెక్ డ్యాం నిర్మాణం, విద్యుత్ లైన్లు ఏర్పాటు జరిగిందని, ఇప్పుడు ఫారెస్ట్ అధికారులు సర్వే చేయకుండా నిరాకరించడం సరికాదని అవసరమైతే జిల్లా ఉన్నతాధికారులు పంట పొలాలను పరిశీలించి వాస్తవాలను సర్వే చేయించి రైతులకు హక్కు కల్పించాలని డిమాండ్ చేశారు.




## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మెచ్చా



<u>దమ్మపేట, నవంబర్ 12 ప్రభాతవార్త:</u>
దమ్మపేట మార్కెట్‌యార్డులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు శనివారం ప్రారంభించారు. రైతులు ఆరబెట్టిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయడానికి చర్యలు తీసుకోవాలని, రైతుకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండేలా చూడాలని సూచించారు. తూకాలు వేసిన ధాన్యం బస్తాలను తరలించి వారం రోజుల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలన్నారు. దళారులకు ధాన్యం అమ్మవద్దని రైతులకు సూచించారు. కేంద్ర ప్రభుత్వ మన రాష్ట్రంపై చిన్నచూపు చూసినప్పటికి మనకు అండగా మన ముఖ్యమంత్రి కెసిఆర్ ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సోయం ప్రసాద్, జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరావు, వైస్ ఎంపిపి దారా మల్లిఖార్జునరావు, సర్పంచ్ ఉయ్యాల చిన్నవెంకటేశ్వరావు, దారా యుగంధర్, దొడ్డాకుల రాజేశ్వరావు, పగడాల రాంబాబు, అబ్దుల్‌జిన్నా, జేమ్స్, గాజుబోయిన ఏసు, పండూరి వీరబాబు, డేవిడ్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ రైతు పక్షపాతి



<u>దమ్మపేట, నవంబర్ 12 ప్రభాతవార్త:</u>
మన భారత దేశ ప్రధాని నరేంద్రమోడి రైతుపక్షపాతి అని బిజెపి మండల అధ్యక్షులు దారా నాగేశ్వరావు పేర్కొన్నారు. శనివారం రామగుండం నుండి మోడీ ప్రత్యక్ష ప్రసారంను దమ్మపేటలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో భారీ స్ర్కీన్ ఏర్పాటు చేసి వీక్షించారు. దారా మాట్లాడుతూ ప్రధాని మోడీ రైతులకు ఉపయోగపడే రామగుండం ఎరువుల కర్మాగారం ప్రారంభించి జాతికి అంకితం చేయడం, రహదారులు, రైల్వే తదితర అభివృద్ధి పనులు ప్రారంభించిన ప్రధాని రైతులను ఉద్దేశించి మంచి సందేసం అందించారన్నారు. తెలంగాణలో రైతులకు భారీ సబ్సిడీతో యూరియా అందుబాటులో ఉంటుందని రైతు పక్షాన భారతీయ జనతాపార్టీ ప్రభుత్వం ఉంటుందన్నారు. ఎరువుల కార్మగారం ద్వారా నిరుద్యోగులకు ఉపాధి లభిస్తుందన్నారు. రైతులకు ఉపయోగపడే ఎరువుల కర్మాగారం తెలంగాణలో ఏర్పాటు చేయడం గర్వకారణం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ ఇంచార్జి భూక్యా ప్రసాదరావు, గొట్టిపోల్ల శ్రీనివాస్, ఉడతనేని విశ్వేశ్వరావు, పాకనాటి లక్ష్మణ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు జిల్లా మహాసభలు జయప్రదం చేయండి

<u>అశ్వారావుపేట రూరల్, నవంబర్ 12 ప్రభాతవార్త:</u>



ఈనెల 16,17తేదీలలో భద్రాచలంలో జరిగే సిఐటియు జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు మండల కన్వీనర్ కేసుపాక నర్సింహారావు పిలుపునిచ్చారు. శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై ఈ బహిరంగ సభల్లో చర్చించడం జరుగుతుందని కావున మండల వ్యాప్తంగా ఉన్న కార్మికులందరూ అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకటప్పయ్య, జ్యోతి, భూషణం, నాగేశ్వరావు, వరలక్ష్మి, ముసికి నాగేశ్వరావు, కట్టా శ్రీనివాసరావు, కర్నాటి రాధ, రూపమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఉసిరికాయలపల్లిలో ఆర్వో ప్లాంటు పనులు ప్రారంభం

*కారేపల్లి, ప్రభాతవార్త, నవంబర్ 12*

గ్రామ పంచాయతీలో ప్రజలకు మౌలిక వసతులు కల్పించటంతోపాటు అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు ఉసిరికాయలపల్లి సర్పంచ్ బానోతు బన్సీలాల్ అన్నారు. సింగరేణి మండలం ఉసిరికాయలపల్లిలో సింగరేణి సంస్థ సిఎంఎఫ్ నిదుల ద్వారా మంజూరైన ఆర్వో ప్లాంటు పనులను రూ. 5లక్షల వ్యయంతో చేపట్టనున్న నిర్మాణపనులు శనివారం ప్రారంభించారు. సింగరేణి సంస్త ఉసిరికాయల పల్లి పంచాయతీ దత్తతగ్రామంగా తీసుకుని అభివృద్ధి పనులు చేపడతామని గతంలో చెప్పిన



హామీని అమలుచేయాలని కోరారు. సింగరేణి సోలార్ప్లాంటు నుండి గ్రామానికి విద్యుత్ సరఫరా చేస్తామని ఇచ్చిన హామీ నేడు వీలు పడదని దాటవేస్తుందని ఆరోపించారు. పంచాయతీలో సింగరేణి నిదుల ద్వారా రూ. 10లక్షల వ్యయంతో సిసిరోడ్లు వేసారని. రూ, 12లక్షల వ్యయంతో 20 సోలార్ లైట్లనుఏర్పాటుచేసినట్లు చెప్పారు అదేవిధంగా పిఎం ఆదర్శయోజన పథకం కింద రూ. 10లక్షల జిపి నిదులతో పాటు ఎంఎల్ఏ సిడిపి నిదులు రూ. 5లక్షలతో రహదారులు ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. కోటమైసమ్మ తల్లి ఆలయం నుండి సీతారాం పురం వరకు బిటి రోడ్డు మంజూరైనా పనుల నిర్వహణలో జాప్యం జరుగుతుందన్నారు. పంచాయతీలో సైడ్ డ్రెయిన్ల నిర్మాణం త్వరలోనే చేపడతామన్నారు. పంచాయతీ అభివృద్ధి కి గ్రామస్తులకు అందిస్తున్న సహకారం మరవులేనిదని కొనియాడారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు

## రైతు హక్కుల సాధన సమితి అధ్యక్షులుగా షరీఫ్‌పాషా

*కారేపల్లి, ప్రభాతవార్త, నవంబర్ 12*



తెలంగాణ రైతుహక్కుల సాదన సమితి వైరా నియోజకవర్గ అధ్యక్షులుగా సింగరేణి మండలం పేరుపల్లికి చెందిన షేక్ షరీఫ్‌పాషాను నియమిస్తూ ఫౌండర్, చైర్మన్ బాలు యాదవ్ , రాష్ట్ర కార్యదర్శి బి శంకర్ యాదవ్ ఆదేశాల మేరకు నియమించారు. ఈ సందర్బంగా షరీఫ్‌పాషా మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా రైతులు తమ హక్కులపై అవగాహన లేక ఇబ్బందులకు గురౌతున్నారన్నారు. పండించిన పంటలకు గిట్టుబాటు దర లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నా రైతుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. రైతుల సమస్యలను పరిష్కరించే క్రమంలో తనవంతు సహకారం ఎపుడూ ఉంటుందన్నారు.

## డీలర్ల నియామానికి రాత పరీక్ష



*కారేపల్లి, ప్రభాతవార్త, నవంబర్ 12*

సింగరేణి మండలంలో ఖాళీగా ఉన్న చౌకధరల దుకాణాల డీలర్ల నియామకానికి సంబందించి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం రాత పరీక్ష నిర్వహించారు. కారేపల్లి క్రాస్‌రోడ్, జైత్రాంతండా, బాగ్యనగర్ తండాలలో ఖాళీగా ఉన్న రేషన్‌షాపులలో డీలర్ నియామకానికి 37 మంది దరఖాస్తు చేసుకున్నారు. డిప్యూటీ తాహశీల్దార్ లక్ష్మీ ఆధ్వర్యంలో ఈ పరీక్ష నిర్వహించారు. 34 మంది రాత పరీక్ష రాసారు. ముగ్గురు గైర్హాజర్ అయినట్లు చెప్పారు. దీనికి సంబందించి ఆర్డీవో పరీక్ష ఫలితాలు, నియామకాలు జరుగుతాయని పేర్కొన్నారు.

## కమ్యూనిస్టులు అంటే మోడీకి భయం




*వైరా,నవంబర్12,ప్రభాతవార్త:*

కమ్యూనిస్టులు అంటే మోడీకి భయం పట్టుకుందని, అందుకే కమ్యూనిస్టులను ముందస్తు అరెస్ట్ చేశారని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్యా వీరభద్రం, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎర్ర బాబు అన్నారు. శనివారం రింగు రోడ్డు వద్ద ప్రధానమంత్రి నరేంద్రమోడీ రామగుండం పర్యటనను నిరసిస్తూ నల్ల జెండాలతో నిరసన వ్యక్తం చేశారు. వీరభద్రం, ఎర్ర బాబు మాట్లాడుతూ రైతు వ్యతిరేక విధానాలు, కార్మిక వ్యతిరేక విధానాలు అమలు చేస్తూ రాష్ట్రానికి ఇవ్వాల్సిన నిధులు ఇవ్వకుండా ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తుందన్నారు. రాష్ట్ర విభజన వలన తెలంగాణకు చట్టబద్దంగా రావాల్సిన బయ్యారం ఉక్కు పరిశ్రమ, గిరిజన యూనివర్శిటీ, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వకుండా మోడీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం చేసిందని విమర్శించారు. ప్రభుత్వ సంస్థలను కారుచౌకగా కార్పొరేట్ సంస్థలకు అమ్ముతున్న బిజెపి విధానాలను ప్రజలు వ్యతిరేకించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుంకర సుధాకర్,యామాల గోపాలరావు, తోట నాగేశ్వరరావు మిట్టపల్లి రాఘవరావు, హరి వెంకటేశ్వరరావు, గుడిమెట్ల రజిత, గుడిమెట్ల మోహన్ రావు, కురుగుంట్ల శ్రీనివాసరావు, బెజవాడ వీరభద్రం, తోట కృష్ణవేణి, గారపాటి అశోక్, యనమద్ది రామకృష్ణ, దేవళ్ళ కృష్ణ, కోదండరాం, రామకృష్ణ,రాంబాబు, కృష్ణ, కొండా,కరీముల్లా,వెంకటయ్య పాల్గొన్నారు.

## ఖాకీ కొలువు కొట్టాలని...పరుగు సాధన చేస్తున్న అభ్యర్థులు



*వైరా,నవంబర్12,ప్రభాతవార్త:*

వైరాలోని పామాయిల్ తోట దగ్గర ఉద్యోగార్ధులు మైదానంలో చెమటోడుస్తున్నారు. వీరి కోసం స్థానిక సబ్ ఇన్స్‌పెక్టర్ వీరప్రసాద్ ఇటీవల మైదానాన్ని బాగు చేయించారు. ఒంటిపై ఖాకీ యూనిఫామ్ వేసుకోవాలని వారికి కల పట్టుదల, అవి నెరవేరాలంటే ఇంట్లో ఊరికే కూర్చుంటే వచ్చేది కాదు ఎంతో కష్టపడితే కాని ఆ ఉద్యోగం వరించదు. ఇది తెలుసుకున్న వారు ఇలా ఖాళీ మైదానాల్లో ఎక్కడైనా చెమటోడ్చక తప్పదు. ఇటీవల తెలంగాణ పోలీస్ రిక్రూట్‌మెంట్స్ బోర్డ్ నిర్వహించిన పోలీస్ ఎస్సై కానిస్టేబుల్ వ్రాత పరీక్షల్లో అర్హత సాధించిన ఉద్యోగ ఉద్యోగార్ధులు త్వరలో జరగనున్న శారీరక సామర్థ్య పరీక్షలు ఫిజికల్ ఎఫిషియన్స్ టెస్ట్ కోసం కఠోర సాధన చేస్తున్నారు. వైరాలో 50 మంది పైగా ఈ మైదానంలో చెమటోడుస్తున్నారు. వచ్చే నెలలో జరగబోయే ఈవెంట్లకు పూర్తి సిద్ధంగా ఉన్నారు. ఈవెంట్లకు పామాయిల్ తోట మైదానం ప్రాక్టీస్‌కు అనుకూలంగా ఉంది.

## వామపక్ష నాయకుల అరెస్ట్‌లు అక్రమం



*వైరా,నవంబర్12,ప్రభాతవార్త:*

ప్రధానమంత్రి నరేంద్రమోడీ రామగుండం పర్యటనను వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమాలు చేపట్టాలని సిపిఐ(ఎం), సిపిఐ రాష్ట్ర కమిటీలు పిలుపునిచ్చారు. వైరా సుందరయ్యనగర్ నందు ఇంట్లో ఉన్న సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్యా వీరభద్రం, మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు, సిపిఐ మండల కార్యదర్శి యామాల గోపాలరావు లను శనివారం ఉదయం పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లారు. నాయకులను అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని వీరభద్రం తీవ్రంగా ఖండించారు. బేషరతుగా విడుదల చేయాలని పోలీస్‌స్టేషన్‌లో ఆందోళన చేపట్టారు. అనంతరం వ్యక్తిగత పూచికత్తుపైన విడుదల చేశారు.

## పలువురిని పరామర్శించిన మదన్‌లాల్

*వైరా,నవంబర్12,ప్రభాతవార్త:*



13వ వార్డులో ఇటీవల మరణించిన వారి కుటుంబాలను శనివారం మాజీ శాసనసభ్యులు బానోతఉ మదన్ లాల్ పరామర్శించారు. షటిల్ క్రీడాకారుడు షేక్ గని ఇంటికి వెళ్లి కుమారుడు అంజద్‌ను పరామర్శించారు. జోగినేపల్లి వెంకన్న ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో మెదరమెట్ల శ్రీనివాసరావు, మాదినేని దుర్గాప్రసాద్, దొంతెబోయిన చింతయ్య, నల్లగొండ నాని, రంగా సత్యనారాయణ, యండ్రాతి గోపాలరావు, నల్లమోతు లక్ష్మీనారాయణ, ఓంకార్, ఏలూరి నర్సింహారావు, ఏడునూతల బుచ్చిరామారావు, ముదిగొండ పుల్లయ్య, రావూరి సురేష్, కారుకొండ బోస్, పోశం శ్యామ్, కొమ్ము సైదులు తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్‌తోనే పేదలందరికీ న్యాయం



*కారేపల్లి, ప్రభాతవార్త, నవంబర్ 12*

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీలోనే నిరుపేద బలహీనవర్గాలకు న్యాయం జరుగుతుందని ఆ పార్టీ వైరా నియోజకవర్గ నాయకులు, పిసిసి సబ్యులు దారావత్ రామ్మూర్తి నాయక్ అన్నారు. మండల పరిధిలోని బాగ్యనగర్‌తండాల శనివారం ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఋణమాఫీ చేస్తామని తెరాస ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానం నాలుగు సంవత్సరాలు దాటినా అమలుకాలేదని విమర్శించారు. కాంగ్రెస్‌పార్టీకి బలమైన క్యాడర్ ఉందని గ్రామీణ ప్రాంతాలలో ఇప్పటికీ అనేక కుటుంబాల వారు పార్టీని ఆదరిస్తున్నట్లు చెప్పారు. కాంగ్రెస్‌పాలనలోనే ఇందిరమ్మ ఇళ్లు, దళితులకు బూమి పంపిణీ అమలుజరిగాయన్నారు. అహల్యతండా, ఉసిరికాయలపల్లి , గుంపెళ్లగూడెంలలో మృతిచెందిన బాధిత కుటుంబాలను కలసి పరామర్శించటంతోపాటు ఆర్థిక సహాయం అందజేసారు. ఈ కార్యక్రమంలో పోలంపల్లి మాజీ సర్పంచ్ దారావత్ భద్రునాయక్, మాజీ ఎంపిటిసి గడ్డం వెంకటేశ్వర్లు, గుగులోతు భిక్కులాల్, బూక్యా తారాచంద్, ఆర్ నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, వెంకన్న, వీరన్న, గుగులోతు భద్రు, రమేష్, ఇస్లావత్ రాజేష్ పాల్గొన్నారు.

## ఆలయానికి మైక్ సెట్ వితరణ



*కారేపల్లి, ప్రభాతవార్త, నవంబర్ 12*

మండల పరిదిలోని పోలంపల్లి పంచాయతీలోగల శ్రీఆంజనేయస్వామి ఆలయానికి తెరాస యువజన నాయకులు దోనీనాయక్ మైక్ సెట్‌ను వితరణగా అందజేసారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు దారావత్ రవీందర్‌స్వామి, కిషన్, గణేష్, స్వాములు సర్వన్, పూర్ణ, ప్రేమ్, సంపత్, హరిదాస్, థావ్యర్యా, గణేష్, కల్యాణ్, లక్ష్మణ్, ప్రసాద్,వార్డు సభ్యులు ఉమ, వీరేందర్, మోతీలాల్ స్వాములు పాల్గొన్నారు.

## సిపిఎం నాయకుల ముందస్తు అరెస్ట్

*కారేపల్లి, ప్రభాతవార్త, నవంబర్ 12*



ప్రదానమంత్రి మోదీ రామగుండం పర్యటన సందర్బంగా నిరసన తెలపేందుకు ప్రయతిన్నంచిన సిపిఎం నాయకులను శనివారం పోలీసులు అరెస్ట్ చేసారు. ఎన్నికల సందర్బంగా కేంద్ర ప్రబుత్వం ఇచ్చిన హామీలను అమలుచేయాలని తదితర సమస్యలపై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలిపేందుకు బయల్దేరిన సిపిఎం నాయకులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కె నరేంద్ర, తలారి దేవప్రకాష్, రేగళ్ల మంగయ్య, ముళ్ల ఏకాంబరం, అన్నారపు కృష్ణ, బానోతు శ్రీనులను పోలీసులు అరెస్ట్ చేసి కారేపల్లి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు ముందస్తు అరెస్టులు చేసిన సిపిఎం నాయకులను భేషరతుగా విడుదల చేయాలని సింగరేణి మండల కమిటి డిమాండ్‌చేసారు.

# మండలంలో ఎంపి నామా విస్తృత పర్యటన





తల్లాడ, ప్రభాతవార్త, నవంబర్ 12

ఖమ్మం ఎంపి నామా నాగేశ్వరరావు శనివారం తల్లాడ మండలంలో పర్యటించారు. సత్తుపల్లి ని యోజకవర్గ పర్యటనలో భాగంగా ఆయన నూతన్‌కల్ సర్పంచ్ తూము శ్రీనివాసరావుతో పలు సమస్యలపై కొద్దిసేపు ముచ్చటించారు అనంతరం తెలగవరం మాజీ సర్పంచ్ ముచ్చా మురళిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు

ఈ కార్యక్రమంలో ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు, తెరాస మండల అధ్యక్షులు రెడ్డెం వీరమోహనరెడ్డి, జడ్పిటిసి దిరిశాల ప్రమీల, రైతుబంధు మండల అధ్యక్షులు దుగ్గిదేవర వెంకట్‌లాల్, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ దూపాటి భద్రరాజు, తెరాస జోన్ అధ్యక్షులు దిరిశాల దాసురావు, నాయుడు శ్రీనివాసరావు, సర్పంచ్ తూము శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ శెట్టిపల్లి లక్ష్మణరావు, పట్టణ అధ్యక్షులు జివిఆర్ తదితరులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన ఎంపీ నామా



పెనుబల్లి, నవంబర్ 12, ప్రభాతవార్త

టీఆర్ఎస్ లోక్‌సభ పక్షనేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరరావు శనివారం పెనుబల్లి మండలంలో విస్తృతంగా పర్యటించారు. మండల పరిధిలోని గణేష్‌పాడు గ్రామంలో లగడపాటి శ్రీనివాసరావు కుటుంబాన్ని పరామర్శించారు. శ్రీనివాసరావు తల్లి సావిత్రమ్మ ఇటీవ మృతిచెందగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం లంకా శేషయ్య బంజరలో ఏరువ నర్సింహారావు కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు కనగాల వెంకట్రావు, కార్యదర్శి భూక్యా ప్రసాద్, ఎంపిపి సలహాదారు లక్కినేని వినీల్, వైస్ ఎంపిపి నరుకుళ్ళ సత్యనారాణ, ఎంపిటిసి రావూరి రత్నకుమారి, మండల కోఆప్షన్ గౌస్, సర్పంచ్‌లు గోదా చెన్నారావు, పెనుబల్లి సర్పంచ్ తావు నాయక్, ముత్తగూడెం సర్పంచ్ టి. నాగదాస్, నాయకులు మోరంపూడి బాబూరావు, చీకటి రామారావు, బెల్లంకొండ చలపతిరావు, కోమటి ప్రసాద్, కె. ప్రభాకర్, శంకర్‌రెడ్డి, నామ సేవా సమితి నాయకులు చీకటి రాంబాబు, రేగళ్ళ కృష్ణ ప్రసాద్ తదితరులున్నారు.

# కార్యకర్త వ్యవసాయ పనులకు అండగా సీపీఎం



తిరుమలాయపాలెం, ప్రభాతవార్త :

అనునిత్యం పేద ప్రజల వెంట ఉండి సమస్యలు పరిష్కరిస్తూ పార్టీ నమ్మిన కార్యకర్తల కష్టసుఖాల్లోనూ పాలుపంచుకుంటున్న ఆదర్శ సీపీఎం నాయకులు పిండిప్రోలు గ్రామంలో ఉన్నారు. పిండిప్రోలు గ్రామానికి చెందిన సీపీఎం నాయకులు చావగాని ఉపేందర్ అనారోగ్యంతో గత కొన్ని రోజులుగా వరంగల్‌లోని ఎంజీఎం హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. ఆయనకున్న 5ఎకరాల వ్యవసాయ భూమిలో ప్రతి మిరప తోటలను సాగు చేయగా ఆయన హఠాత్తుగా అనారోగ్యానికి గురై హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న విషయాన్ని కుటుంబ సభ్యుల ద్వారా తెలుసుకున్న పిండిప్రోలు సీపీఎం గ్రామ శాఖ సభ్యులు తమ పార్టీ కార్యకర్తకు కష్టం వచ్చిందని సాగు చేసిన వ్యవసాయ పనిని గ్రామ శాఖ పార్టీ తమ భుజస్కంధాలపై వేసుకుంది. అనునిత్యం ప్రతి తోటలో సస్యరక్షణ పనులను చేపడుతూ చీడపీడలు వ్యాపించకుండా అవసరమైన రసాయనిక ఎరువులతో పాటు సేంద్రియ ఎరువులను అందిస్తూ మిర్చి తోట పాటు చేస్తూ సాగునీరు అందిస్తూ మందులు పిచికారి చేస్తూ మండలంలోని పలు పార్టీలకు ఆదర్శంగా నిలిచారు చామకూరి నాగభూషణం, దొండేటి నిర్మల్‌రావు, రామనబోయిన రవి, చల్ల వెంకటేశ్వర్లు, పిట్టల పాపారావు తదితరులు.

# నేడు మండల స్థాయి మున్నూరు కాపు వనసమారాధన

కల్లూరు, నవంబర్ 12, ప్రభాతవార్త

కల్లూరు మండల స్థాయి మున్నూరు కాపు వనసమారాధన కార్యక్రమం ఆదివారం కప్పలబంధం రోడ్‌లోని డాక్టర్ సోమలింగారెడ్డి మామిడితోటలో జరగనుందని కార్యక్రమానికి మండలంలోని మున్నూరు కాపు సోదర సోదరీమణులు, యువతీ, యువకులు, పిల్లలు, పెద్దలు అందరూ కూడాను ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కల్లూరు మండల కాపు సంఘం శనివారం ఒక ప్రకటనలో కోరింది. వనసమారాధనకు హాజరవుతున్న రాజ్యసభ సభ్యులు రవిచంద్రకు స్వాగతం పలుకుతూ కల్లూరు కొత్తబస్టాండ్ నుంచి సోమలింగారెడ్డి మామిడి తోట వరకు కోలాటం, నృత్యాల నడుమ బైక్ ర్యాలీ మధ్య స్వాగతిస్తూ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మున్నూరు కాపు సంఘం కన్వీనర్ లక్కినేని రఘు, ప్రధాన కార్యదర్శి పసుపులేటి వీరరాఘవయ్యలు తెలిపారు. అందరూ సకాలంలో చేరుకుని వనసమారాధనను విజయవంతం చేయాలని కోరారు.

# నిరుపేద విద్యార్థినికి తోపుదు బండి ఫౌండేషన్ చేయూత

కల్లూరు, నవంబర్ 12, ప్రభాతవార్త

చింతకాని మండలం వందనం గ్రామానికి చెందిన నిరుపేద దళిత విద్యార్థిని నారపోగు వెంకటేశ్వర్లు కుమార్తె మౌనికకు కల్లూరు తోపుదు బండి ఫౌండేషన్ అధినేత సాధిక్ అలీ ఆర్థిక చేయూతనందించారు. కాకతీయ యూనివర్సిటీలో ఇంజనీరింగ్ కళాశాల, వరంగల్ నందు సిఎస్‌సి బ్రాంచిలో మౌనిక సీటు సాధించగా కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగోలేకపోవడం వలన తోపుదు బండి ఫౌండేషన్ అధినేత సాధిక్ అలీను సంప్రదించగా స్పందించిన ఆయన మౌనికకు కావాల్సినటువంటి భోజన వసతి, బుక్స్, డ్రస్ మెటీరియల్స్ ఇప్పించారు. ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులతో పాటు మౌనిక తల్లిదండ్రులు, విద్యార్థినీ విద్యార్థులు సాధిక్ అలికు కృతజ్ఞతలు తెలిపారు. మౌనిక ఉన్నత విద్యాభ్యాసానికి తోపుదు బండి ఫౌండేషన్ చేయూతనందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు తప్పెట లక్ష్మీనరసయ్య, పసుపులేటి వీరరాఘవయ్య, నక్కా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.






# అప్రజాస్వామిక అరెస్టులను ఖండించండి



తల్లాడ, ప్రభాతవార్త, నవంబర్ 12

రామగుండంలో 2020లోనే ప్రారంభమైన ఎరువుల ఫ్యాక్టరీని ప్రారంభించడానికి శనివారం ప్రధాన మంత్రి నరేంద్రమోదీ వస్తున్న సందర్భంగా ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాన్ని వ్యతిరేకిస్తూ నిరసనలు తెలియజేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది. తల్లాడ మండల సిపిఎం నాయకులు అయినాల రామలింగేశ్వరరావు, నల్లమోతు మోహనరావు, సత్తెనపల్లి నరేష్‌ను శనివారం ఉదయం 6గంటలకే ఇళ్ల వద్దనే అధికార యంత్రాంగాన్ని ఉపయోగించి అక్రమంగా అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్య దేశంలో నిరసనహక్కును అణిచివేయడం సరైనదని కాదని సిపిఎం మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు అన్నారు

# వెంగన్నపేటలో వ్యాధులపై అవగాహన



తల్లాడ, ప్రభాతవార్త, నవంబర్ 12

మండల పరిధిలోని వెంగన్నపేట (గూడురు) పంచాయతీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఇండియన్ ఆర్గనైజేషన్ ఫర కేర్ ది సీజ్ అధ్యక్షులు ముత్యాల రామయ్య నిర్వహించిన కార్యక్రమంలో వివిధ జబ్బులపై చర్చించి సుదీర్ఘమైన ఉపన్యాసం చేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అరుదైన వ్యాధులతో బాధపడుతున్నవారిని గుర్తించేందుకు ప్రత్యేక కృషి చేస్తున్నట్లు చెప్పారు. ప్రపంచంలో సుమారు 7వేల అరుదైన వ్యాధులు ఉన్నాయని చెప్పారు. ఈ సమావేశంలో వెంగన్నపేట గ్రామ సర్పంచ్ బండారు ఏడుకొండలు, మాజ సర్పంచ్ అనుమోలు బుద్ధిసాగర్, ప్రముఖ ఇంజనీర మల్లిడి రమేష్, అంగన్వాడీ టీచర్లు, కె కుమారి, ఎన్ సావిత్రి, ఆశాకార్యకర్తలు ఎం ప్రమీల, ఎస్ స్వరూప, పాల్గొన్నారు.

# కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



పెనుబల్లి, నవంబర్ 12, ప్రభాతవార్త

కేసీఆర్ వచ్చే నెలాఖరు వరకు పోడుదారులకు పట్టాలిస్తామని ప్రకటించటం పట్ల కృతజ్ఞతలగా మండల పరిధిలోని గంగదేవిపాడు గ్రామంలో పోడు రైతులు పత్తిచేనులో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కనగాల వెంకట్రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, పోడు రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్యశిబిరం విజయవంతం

ఖమ్మం మమత జనరల్ హాస్పటల్ ఆధ్వర్యంలో శనివారం వియం. బంజర్ గ్రామంలో శనివారం నిర్వహించిన ఉచిత వైద్యశిబిరాన్ని సర్పంచ్ బి. పంతులి ప్రారంభించారు. శిబిరంలో డాక్టర్ సాహితీ, డాక్టర్ మహేష్, డాక్టర్ మౌనికలు కంటి పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్యాంప్ ఇంఛార్జి పి. విక్రమ్, రాజసాయి చారిటబుల్ ట్రస్ట్ జే. విజయ నర్సింహారెడ్డి, ముక్కెర భూపాల్‌రెడ్డి, శివకృష్ణ, సాంబ, వెంకట్, వెంకటేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టుల ద్వారా ఉద్యమాన్ని ఆపలేరు



**తిరుమలాయపాలెం, , ప్రభాతవార్త :** కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం తెలంగాణకు రావాల్సిన విభజన హామీలను నెరవేర్చకుండా వివక్ష చూపుతుందని తెలంగాణలో ప్రధాని మోడీ పర్యటన రద్దు చేసేందుకు సీపీఐ, సీపీఎం రాష్ట్ర పార్టీల పిలుపుమేరకు నిరసన తెలిపేందుకు వెలుతుననన సీపీఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను, సీపీఐ మండల కార్యదర్శి బత్తుల రాధాకృష్ణ, సీపీఎం మండల నాయకలు తుళ్లూరు నాగేశ్వరరావు, నాయకులు ఇంటూరి వెంకటేశ్వర్లు, నాయకులు పోటు సూరయ్య, పద్మనాభుల సుధాకర్, రేపాకుల వెంకన్న, కొలిచేలం స్వామి, వెగినాటి వెంకటరావులను ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించారు. ఈ సందర్భంగా కొమ్ము శ్రీను మాట్లాడుతూ.... కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం తెలంగానకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం వివక్ష పాటిస్తుందని విభజన హామీలు ఏ ఒక్కటి అమలు చేయలేదని తెలంగాణాకు రావాల్సిన వాటాను ఇవ్వటం లేదని, అందుకే ఈ నిరసన తెలియజేస్తున్నట్లు తెలిపారు. అక్రమ అరెస్టులు ద్వారా ఉద్యమాలు ఆపలేరని, నిరంతరం పేద ప్రజల శ్రేయస్సు కోసం పనిచేస్తూ ఉన్నామని, అదే విధంగా తెలంగాన రాష్ట్ర ప్రయోజనాలు కూడా ముఖ్యమనని వారన్నారు. విభజన హామీలను నెరవేర్చే దాకా పోరాటాలు ఆగవని, అక్రమ అరెస్టులతో ఉద్యమం ఆపలేరని ఆయన పేర్కొన్నారు.




## చెరకు మద్దతు ధర టన్నుకు రూ.3,500లు చెల్లించాలి



**నేలకొండపల్లి, నవంబర్ 12 ప్రభాతవార్త:** మధుకాన్ షుగర్స్ చెరకు మద్దతు ధర టన్నుకు రూ.3500లు రైతులకు చెల్లించాలని తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి రచ్చా నర్సింహరావుడిమాండ్ చేసారు. శనివారం తెలంగాణ రైతు సంఘం సమావేశం లో మాట్లాడుతూ చెరకు మద్దతు ధర ప్రకటించకుండానే మధుకాన్ షుగర్స్ యాజమాన్యం ఆదివారం చెరకు క్రషింగ్‌ను ప్రారంభించడం చెరకు రైతుల పట్ల ఫ్యాక్టరీ యాజమాన్యంకు ఉన్న నిర్లక్షానికి నిదర్శనమని చెప్పారు. ప్రతి ఏటా చెరకు మద్దతు ధర విషయంలో రైతులు అందరిని సమీకరించి రైతు సదస్సు నిర్వహించి వారి సూచనలు, సలహాల మేరకు చెరకు మద్దతు ధర ప్రకటించే ఆనవాయి తీని ఫ్యాక్టరీ యాజమాన్యం విస్మరించడం రైతులను మోసం చేయడమేనని విమర్శించారు. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలతో పాటు చెరకు సాగుకు అయ్యే ఖర్చులు, పెట్టుబడులు, చెరకు కటింగ్, తోలకం వంటి అనేక ఖర్చులు భారీగా పెరిగినా మద్దతు ధర పెంచే విషయంలో ప్యాక్టరీ యాజమాన్యం ఏమాత్రం పట్టించుకోవడం దారుణమని ఆరోపించారు. ఇప్పటికైనా మధుకాన్ షుగర్స్ యాజమాన్యం స్పందించి చెరకు మద్దతు ధర రూ.3500లు చెల్లించి రైతులను ఆదుకోవాలని ఆయన చెప్పారు. లేని యెడల చెరకు రైతులు పెద్దఎత్తున ఆంధోళన చేపట్టాల్సి వుంటుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, రాసాల కనకయ్య, కేవి రామిరెడ్డి, పగిడికత్తుల నాగేశ్వరరావు, బలుసు హనుమంతరావు, కట్టెకోల వెంకటేశ్వర్లు, యలమద్ది వెంకటేశ్వర్లు, ఏలూరి రామారావు, వాసంశెట్టి నాగేశ్వరరావు, గురజాలఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వ్య.కా.స. రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి



**నేలకొండపల్లి, నవంబర్ 12 ప్రభాతవార్త:** డిసెంబర్ 5,6,7 తేదీలలో ఖమ్మం నగరంలో జరుగనున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మూడవ రాష్ట్ర మహసభలను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటి అధ్యక్షుడు కెవి రామిరెడ్డి పిలుపు నిచ్చారు. శనివారం సమావేశంలో కేవి రామిరెడ్డి మాట్లాడుతూ ఈ మహసభలలో వ్యవసాయ కూలీలు, సన్న,చిన్న కారు రైతులు, కౌలు రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పై చర్చించి భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ రూపొందించనున్నట్లు ఆయన చెప్పారు. ఈ బహిరంగసభకు కేరళ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కార్యదర్శి బి.వెంకట్ హాజరౌతారని ఆయన చెప్పారు. ఈ మహసభలకు వ్యవసాయ కార్మికులు అధిక సంఖ్యలో తరలి వెళ్ళి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యయసాయ కార్మిక సంఘం కార్యదర్శి దుగ్గి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు మందడపు మురళీకృష్ణ, నాయకులు బెల్లం లక్ష్మీ, మున్నంగి లక్ష్మీ, మారుతి కొండలరావు, పెద్దపాక వెంకటేశ్వరరావు, గడిపూడి వెంకటేశ్వర్లు, శీలం అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే



**ఖమ్మం రూరల్, ప్రభాతవార్త:** ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి శనివారం మండలంలో విస్తృతంగా పర్యటించారు. వివిధ కారణాలతో ఇటీవల మృతి చెందిన 68 కుటుంబాలను పరామర్శించి రూ. 10వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. గుర్రాలపాడు గ్రామం లోని లింగంపల్లి మంగయ్య, బొబ్బల నరేష్, చెరుకుపల్లి యలకొండ, సాలె అనంతమ్మ, వెంకటగిరిలో మాగంటి నారాయణ, కైకొడాయి గూడెంలో మేకల వెంకటేష్, మోడేపల్లి వెంకట నర్సమ్మ, దడిగల మమత, రామన్నపేటలో దుద్దిపాల కృష్ణ, ముత్తగూడెంలో పురేల్లి సాయి కుమార్‌కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బెల్లం వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## 43 కుటుంబాలకు కందాళ విజయమ్మ ఆర్థిక సాయం



**నేలకొండపల్లి, నవంబర్ 12 ప్రభాతవార్త:** మండలంలోని వివిద గ్రామాలలో పలు కారణాల వలన మృతి చెందిన 43 మంది మృతులను పురస్కరించుకుని శనివారం శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి సతీమణి కందాళ విజయమ్మ ఆర్థిక సహాయంను అందచేసారు. మూటాపురం, రాజేశ్వరపురం, శంకరగిరితండా, చెన్నారం, మంగ్రాజుపల్లి, రామచంద్రాపురం, పైనంపల్లి, అజయ్‌తండా, తిరుమలాపురం, చెరువుమాధారం, రాయగూడెం, అప్పలనర్సింహపురం, కట్టుకాచారం, మంగాపురంతండా, నాచేపల్లి, నేలకొండపల్లి, ముజ్జుగూడెం, గువ్వలగూడెం, ఆరెగూడెం, కోనాయిగూడెం, అమ్మగూడెం గ్రామాలలో ఆమె పర్యటించారు. మృతుల కుటుంబాలను ఆమె కల్సి ఒక్కో కుటుంబానికి రూ.10వేలు చొప్పున ఆర్థిక సహాయంను అందించారు. ఆయా కుటుంబాలను ఆమె పరామర్శించి, ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, ఎంపిపి వజ్జా రమ్య, వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ నంబూరి శాంత, సిడిసి చైర్మన్ నెల్లూరి లీలాప్రసాదు, పైనంపల్లి, నేలకొండపల్లి, నాచేపల్లి పిఏసిఎస్‌ల చైర్మన్‌లు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, కోటి సైదారెడ్డి, తన్నీరు సత్యనారాయణ, ఎండి వాజిద్, శీలం వెంకటలక్ష్మీ, వివిదవ దేవాలయాల చైర్మన్‌లు రాయపూడి శ్రీనివాసరావు, రాజపుత్ర శ్రీనివాససింగ్, కూరాకుల నాగేవ్వరరావు, బాజా నాగేశ్వరరావు, వంగవేటి నాగేశ్వరరావు, గొలుసు రవి, వజ్జా శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, నంబూరి సత్యనారాయణ, కొండా కనకప్రసాదు, కైలాసపు వెంకటేశ్వర్లు, మోరం మల్లయ్య, గడ్డం లక్ష్మయ్య తదితరులు

## మృతుల కుటుంబాలను పరామర్శించిన తుమ్మల



**నేలకొండపల్లి, నవంబర్ 12 ప్రభాతవార్త:** మండలంలోని వివిద గ్రామాలలో ఇటీవల మృతి చెందిన వారి మృతులను పురస్కరించుకుని మృతుల కుటంబాలను శనివారం మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పరామర్శించారు. మాతృవియోగంకు గురైన సర్పంచ్ రాయపూడి నవీన్‌ను ఆయన పరామర్శించారు. అన్నపూర్ణ చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. అలాగే, మాతృవియోగంకు గురైన మండల బిజేపి అధ్యక్షుడు మన్నె కృష్ణారావును పరామర్శించారు. మృతురాలు అనసూర్యమ్మ చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. మంగ్రాజుపల్లికొత్తూరు, రాజేశ్వరపురం, మూటాపురం గ్రామాలలో ఇటీవల మృతి చెందిన వారి మృతుల కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ జిల్లా నాయకులు సాధు రమేష్‌రెడ్డి, బండి జగదీష్, మండల టిఆర్ఎస్ నాయకులు వెన్నపూసల సీతారాములు, శాఖమూరి రమేష్, నెల్లూరి భద్రయ్య, మైసా శంకర్, వేగినాటి లక్ష్మీనర్సయ్య, యెనికె జానకిరామయ్య, మానుకొండ దుర్గారావు, వాకదాని నాగేశ్వరరావు, గెల్లా జగన్‌మోహన్‌రావు, కొమ్మూరి నరేష్ , యడవల్లి సైదులు, గుదమళ్ళ మధు, మంకెన వెంవకటేశ్వరరావు, బెల్లం పుల్లయ్య, కొమ్మూరి ప్రసాదు, గుడిపాటి ముక్కంటి, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## వామపక్ష నాయకులను అరెస్టు చేసిన పోలీసులు



**నేలకొండపల్లి, నవంబర్ 12 ప్రభాతవార్త:** విభజన హమీలను అమలు చేయడంలో విఫలమైన ప్రధాన మంత్రి నరేంద్రమోడి రామగుండంకు రావడాన్ని నిరసిస్తూ సిపిఎం, సిపిఐ పార్టీల నాయకులు శనివారం పిఎస్సార్ సెంటర్ నందు నిరసన ధర్నా, ఆంధోళన చేసారు. నిరసన ధర్నా ఆంధోళన చేస్తున్న సిపిఎం, సిపిఐ నాయకులను నేలకొండపల్లి పోలీసులు అరెస్టు చేసి అదుపులోకి తీసుకుని పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి, సిపిఎం నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, మండల సిపిఎం నాయకులు మందడపు మురళీకృష్ణ, పగిడికత్తుల నాగేశ్వరరావు, మన్నె లింగారావు, కేవిచారీ, రత్నకిశోర్, సాయికుమార్, సహయ కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు, మండల సిపిఐ నాయకులు కాశ బోయిన అయోధ్య, దాసరి స్వామినాధం, చెన్నబోయిన మల్లయ్య, ఎస్‌కే.సలాం, చెన్నబోయిన వెంకన్న పాల్గొన్నారు.

## తిరుమలగిరికి అయ్యప్ప భక్తుల పాదయాత్ర

**నేలకొండపల్లి, నవంబర్ 12 ప్రభాతవార్త:**



ఆచార్లగూడెం గ్రామంకు చెందిన అయ్యప్ప మాలధారణ భక్తులు శనివారం తమ గ్రామం నుంచి తిరుమలగిరి శ్రీవెంకటేశ్వరస్వామి సన్నిదానానికిపాదయాత్రగా తరలివెళ్ళారు. గురుస్వామి మాగం సైదులు ఆధ్వర్యంలో అయ్యప్పలు గోళ్ళ శ్రీనివాసరావుయాదవ్ పాదయాత్రలో ఉన్నారు.

# 20 తేదీ లోపు పోడు భూముల సమస్యలను పరిష్కరించాలి

**-పోడు రైతుల సమస్యలను పీవోకు తెలియజేయాలి**

**-పోడురైతులు, సంబంధిత అధికారుల సమన్వయంతో సమస్యలు పరిష్కరించుకోవాలి**

**-గిరిజన భూముల విషయంలో సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి**

**-తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రివర్యులు సత్యవతి రాథోడ్**



భద్రాచలం ప్రభాతవార్త :

పోడు భూములకు సంబంధించి ఏమైనా సమస్యలుంటే సంబంధిత రెవెన్యూ ఫారెస్ట్ ఐటీడీఏ అధికారులకు తెలియజేసి సమస్యలను పరిష్కరించి దానికి సంబంధించిన వెసులుబాటును కల్పించుకునే విధంగా సంబంధిత అధికారులు చూసుకోవాలని తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రివర్యులు సత్యవతి రాథోడ్ అన్నారు. శనివారం గురుకులం డిగ్రీ కళాశాల క్రీడా మైదానంలో ఆరవ రాష్ట్రస్థాయి గిరిజన సంక్షేమ శాఖ గురుకుల క్రీడా పోటీలను ప్రారంభించిన అనంతరం గురుకులం కళాశాల సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. గిరిజన గ్రామాలలో పోడు భూములకు సంబంధించి ఏ సమస్య వచ్చిన గ్రామ సభలు నిర్వహించి సంబంధిత ప్రజాప్రతినిధులను గ్రామంలోని సర్పంచ్‌ని కానీ ఎంపీటీసీ జెడ్పిటీసీ సావధానంగా కూర్చోబెట్టి భూములకు సంబంధించి ప్రతి సమస్యను పరిష్కరించాలని ఏమైన సలహాలు కావాలంటే అనుభవం ఉన్న అధికారుల సలహాలు తీసుకోవాలని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని జిల్లా పరిషత్ లెవెల్లో కూడా ఉన్న పోడు భూములకు సంబంధించి సమస్యలు ఉంటూ సంబంధిత జిల్లా పరిషత్ చైర్మన్ చూసుకోవాలని ఏది ఏమైనా గిరిజనులు సంబంధించిన భూముల విషయంలో తప్పనిసరిగా సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. ఈనెల 20 తారీకు లోపు పోడు భూములకు సంబంధించి సమస్యను పరిష్కరించాలని అందుకు సంబంధిత రెవెన్యూ ఫారెస్ట్ గిరిజన గ్రామాలకు సంబంధించిన అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని అన్నారు. ప్రస్తుతం భద్రాచలం కొత్తగూడెం జిల్లాలో భూములకు సంబంధించి ఎటువంటి సమస్యలు లేవని కానీ ఎక్కువ శాతం మహబూబాబాద్ జిల్లాలో ఉన్నాయని అందుకు పార్లమెంట్ సభ్యురాలు మాలోత్ కవిత ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటే భూములకు సంబంధించి ఎటువంటి సమస్యలు రావాని ఆమె అన్నారు. అనంతరం ఐటీడీఏ ప్రాజెక్టు అదికారి గౌతమ్ పొట్రు మాట్లాడుతూ.. ఈనెల 16 నుండి సర్వేలు ముమ్మరంగా జరుపుతామని ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకొని వస్తామని కానీ ఈ జిల్లాలో భూములకు సంబంధించి ఎటువంటి సమస్యలు లేవని ఏమైన సమస్యలు మిగిలి ఉంటే తమ దృష్టికి తీసుకొని వచ్చి సమస్యను పరిష్కకరించుకుంటామని ఆయన మంత్రికి తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ అడిషనల్ సెక్రెటరీ సర్వేశ్వర్ రెడ్డి, డిఎఫ్ రంజిత్ నాయక్, ఆర్సీఓ గురుకులం డేవిడ్‌రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని రమాదేవి, డిటిఆర్‌వై ఎఫ్ఆర్ శ్రీనివాస్, ఎస్.ఓ సురేష్‌బాబు, డి.హరీష్, డిఎం జిసిసి వాణి, సంబందిత ఏటిడివోలు, ఐటిడిఏ యూనిట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్యుల పర్యవేక్షణలో మందుల వినియోగం

**-హైదరాబాద్‌కు దీటుగా శస్త్ర చికిత్సలు**

**-నూరు శాతంలో సగం మందికి థైరాయిడ్**

**-ఉచిత శిబిరంలో రోగులకు పరీక్షలు, మందులు**

**-ముగింపు సభలో చైర్మన్ కరీం వెల్లడి**



వైద్యవిభాగం ఖమ్మం, నవంబర్ 12 ప్రభాతవార్త:

వైద్యుల పర్యవేక్షణలో వ్యాధులను నిర్ధారించి రాసిన మందుల వినియోగానికి జాగ్రత్తలు తీసుకుంటూ థైరాయిడ్ సమస్యలతో బాధపడుతున్న వారికి నిర్వహించిన ఉచిత శిబిరంలో రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. నగరంలోని వైరా రోడ్డులో అభయ హాస్పిటల్ ఆధ్వర్యంలో సర్దార్ పటేల్ స్టేడియం నందు ఏర్పాటు చేసిన మెగా మెడికల్ శిబిరం ముగిసింది. ఈ శిబిరంలో హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ ఎంఏ ఖరీం నేతృత్వంలో వైద్యులను అందుబాటులో ఉంచి అక్కడకు విచ్చేసిన రోగులను పరీక్షించారు. ఈ శిబిరంలో పాల్గొన్న సుమారు 500 మందికి ప్రధానంగా థైరాయిడ్ సమస్యలను గుర్తించి వారి సందేహాలకు డాక్టర్లు నివృతి చేశారు. ప్రతి వంద మందిలో సగం మందికి ఇలాంటి వ్యాధులు సంక్రమిస్తున్న తరుణంలో తక్కువ ఖర్చుతో పేద రోగులను అక్కున చేర్చుకొని శిబిరంలో పలు సూచనలు చేశారు. ఈ శిబిరంలో డాక్టర్ ముజీబ్ అఫ్జల్ (ఎండోక్రినాలజీ), డాక్టర్ ఫణితేజ విల్ల (కీళ్ళు, ఎముకలు), డాక్టర్ ఎస్‌కె మహబూబ్ బాషా (జనరల్ సర్జన్) వచ్చిన వారికి వైద్య సేవలు అందించారు. ఉచితంగా నిర్వహించిన శిబిరం ఏర్పాటుకు సహకరించిన అభయ హాస్పిటల్ యాజమన్యానికి వాకర్స్, క్రీడాకారులు అభినందించారు.

# సింగరేణి ఉద్యోగుల సామాజిక సేవలు స్ఫూర్తిదాయకం

**మణుగూరు ఏరియా జీఎం జి.వెంకటేశ్వరరెడ్డి**

**మారుమూల గ్రామం బుగ్గలో పలు సేవా కార్యాక్రమాలు**



మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్12:

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా లేడీస్ క్లబ్, సింగరేణి సేవా సమితి, పర్యావరణ, వైద్య విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో శనివారం మండలంలోని మారుమూల గిరిజన గ్రామం బుగ్గలో పలు సేమా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఏరియా జీఎం పాల్గొని మాట్లాడారు. సింగరేణి యాజమాన్యంతోపాటు సింగరేణి ఉద్యోగులు వారి కుటుంబ సభ్యుల సామాజిక సేవా కార్యక్రమాలు స్ఫూర్తిదాయకం అన్నారు. తొలుత గ్రామంలో హెల్త్ క్యాంపు ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో దుప్పట్లు, దుస్తులు, కొండాపురం మైన్ అధికారుల ఆధ్వర్యంలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్, దుప్పట్లు, పర్యావరణ విభాగంలో మొక్కల పంపిణీ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్, ఏజీఎం(కేపీయూజీ) జి.నాగేశ్వరరావు, ఏజీఎం(ఈఅండ్‌ఎం) ఫిజ్‌రాల్డ్, ఏజీఎం సివిల్ డి.వెంకటేశ్వర్లు, సేవా సమితి అధ్యక్షురాలు జి.సునిత, లేడీస్ క్లబ్ సెక్రటరీ డి.అనిత, పీకేఓసీ పీవో లక్ష్మీపతిగౌడ్, ఏరియా అధికారులు వీరభద్రుడు, సలగల రమేష్, డాక్టర్ శేషగిరి, జె.శ్రీనివాస్, బాబుల్‌రాజ్, లింగబాబు, సీహెచ్ శ్రీనివాసులు, షబ్బీరుద్దిన్, సింగు శ్రీనివాస్, నరేష్, నబి, ఏరియా టీబీజీకేఎస్ నాయకులు అబ్దుల్ రవూఫ్, సర్పంచ్ రామకృష్ణ, ఉప సర్పంచు కృష్ణ, సేవా సభ్యులు నాసర్ పాషా, మంగిలాల్ తదితరులు పాల్గొన్నారు.



# హైకోర్టు న్యాయమూర్తికి ఘన సన్మానం

భద్రాచలం ప్రభాతవార్త:

భద్రాచల వాస్తవ్యులు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ భీమపాక నగేష్‌ని భద్రాచలం పట్టణంలోకి పద్మశాలి ఫంక్షన్ హాల్ రామాలయం రోడ్డు నందు శనివారం అశ్వాపురం మండలానికి చెందిన ప్రముఖ వాపారవేత్త, దోసపాటి రంగారావు చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు, శివకామేశ్వరి గ్రూప్స్ అధినేతలు దోసపాటి పిచ్చేశ్వరరావు, దోసపాటి రాము ఘనంగా సన్మానించారు. తొలుత న్యాయమూర్తికి శాలువాలు, పూల మాలలతో సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఈ ప్రాంతానికి చెందిన ఆయన ఎన్నో ఉన్నత పదవులు అలంకరించి హైకోర్టు న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టడం సంతోషించదగ్గ విషయమన్నారు. అదేవిధంగా భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే పొదెం వీరయ్య, స్థానిక కాంగ్రెస్ నాయకులు, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు రావులపల్లి రాంప్రసాద్, భద్రాచలం సీపీఐ పట్టణ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి న్యాయమూర్తి భీమపాక నగేష్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని అశాభావం వ్యక్తం చేశారు. ప్రముఖులు పాల్గొన్నారు.

# జింకలతండాకు ఇద్దరు మంత్రుల రాక

**-వేర్ హౌసింగ్ గోదాము ప్రారంభం**

రఘునాథపాలెం,నవంబర్ 12 ప్రభాతవార్త:

రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్‌శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఆదివారం రఘునాథపాలెంకు రానున్నారు. ఖమ్మం నియోజకవర్గంలోని రఘునాథపాలెం మండలం జింకలతండా వద్ద నిర్మాణం పూర్తయిన వేర్ హౌసింగ్ గోదామును ప్రారంభించనున్నారు. 20 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన ఈ గోదాము నిర్మాణానికి రూ.14.90కోట్ల నిధులు కేటాయించారు. ఈ నెల 14వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు ఇరువురు మంత్రులు ప్రారంభిస్తారు. మంత్రి పువ్వాడ ఆదేశాల మేరకు శనివారం సభ ఏర్పాట్లను మంత్రి వ్యక్తిగత సహాయకులు చిరుమామిళ్ళ రవికిరణ్, మాజీ జడ్పీటీసీలు కుర్రా భాస్కర్‌రావు, వీరునాయక్, మాజీ మార్కెట్ చైర్మన్ మద్దినేని వెంకటరమణ, పిన్ని కోటేశ్వరరావు, గుడిపూడి రామారావు సభా స్థలాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.

# వర్చువల్ పద్ధతిలో రైల్వే లైన్‌ను ప్రారంభించిన ప్రధాని

కొత్తగూడెం, నవంబర్ 12 - ప్రభాతవార్త:

కొత్తగూడెం భద్రాచలం రోడ్ రైల్వే స్టేషన్ (కొత్తగూడెం) నుంచి సత్తుపల్లి వరకు నూతనంగా నిర్మించిన బొగ్గు రైల్వే లైన్‌ను ప్రధానమంత్రి రామగుండం వేదికగా వర్చువల్ పద్ధతిలో ప్రారంభించారు. ఈ రైల్వే ట్రాక్‌ను పున: ప్రారంభించి జాతికి అంకితం చేశారు. సత్తుపల్లి నుంచి బొగ్గు రవాణా చేసేందుకు ఈ మార్గం ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే ఉన్నతాధికారులు, ఏడీఆర్‌ఎం ప్రదీప్ రాథోడ్, డీసీఎం సజ్జా, రైల్వే అధికారులు, సిబ్బంది, యూనియన్ల నాయకులు పాల్గొన్నారు.

**- ఎవరికి తెలియకుండానే...**



అసలు జిల్లా కేంద్రంలో వర్చువల్ పద్ధతిలో కొత్త రైల్వే లైన్‌ను ప్రారంభించి జాతికి అంకితం చేస్తున్న సందర్భంగా కొత్తగూడెం రైల్వే స్టేషన్ ఆవరణలో అధికారులు పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని చేపట్టారు. అయితే ఈ విషయాన్ని ఎవరికి సమాచారం ఇవ్వలేదు. అసలు ఈ కార్యక్రమం ఉందని కూడా ఎవరికీ తెలియదు., దేశ ప్రధాని చేతుల మీదుగా వర్చువల్ పద్ధతిలో ప్రారంభోత్సవం జరుగుతుందన్న విషయాన్ని తెలపకుండానే, అసలు మీడియాకు సమాచారం ఇవ్వకుండానే, కేవలం తమకు అనుకూలంగా ఉన్న వారికి మాత్రమే సమాచారం ఇచ్చుకొని కార్యక్రమాన్ని నిర్వహించుకోవడంపై పలువురు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అయినా కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన కార్యక్రమాన్ని ఇలా దొంగచాటుగా చేసుకోవడం ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు.